యాడ్స్
తక్కువ ధరకే
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లాలకు విస్తరించిన 'రాయల్ జర్నలిజం' దిన పత్రిక నందు శుభాకాంక్షలు, వ్యాపార ప్రకటనలు, క్లాసిఫైడ్స్, లీగల్ ప్రకటనలు వంటి ఏ ఇతర ప్రకటనలైనా అతి తక్కువ ధరలకే ప్రచురించ బడును
( ప్రకటన ఇచ్చిన వారికి ఆ రోజు దిన పత్రిక లు రెండు ఉచితముగా అందించబడును )
పూర్తి వివరములకు: 6281086394 ను సంప్రదించగలరు ఎడిటర్: చల్లా శ్రీకాంత్


# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNALISM

RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 205 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | గురువారం 22 ఆగష్టు 2024 | పేజీలు : 8 వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 205 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 22 THUSDAY AUGUST 2024 | PAGES : 8 | Rs :2-00


## అచ్యుతాపురం సెజ్‌లో ఘోర ప్రమాదం..

### రియాక్టర్ పేలి 14 మంది మృతి



రాంబిల్లి: అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం అచ్యుతాపురం ఫార్మా సెజ్‌లో బుధవారం మధ్యాహ్నం ఘోర ప్రమాదం జరిగింది. రియాక్టర్ పేలిన ఘటనలో ఇప్పటి వరకు 14 మంది మృతి చెందినట్టు సమాచారం.మరో 50మందికి పైగా గాయపడ్డారు. ప్రమాద తీవ్రతను బట్టి మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని భావిస్తున్నారు. అచ్యుతాపురం ఫార్మా సెజ్‌లోని ఎసెన్షియా అడ్వాన్సుడ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో వందల సంఖ్యలో కార్మికులు, సిబ్బంది పనిచేస్తున్నారు. భోజన విరామ సమయంలో భారీ పేలుడు సంభవించి మంటలు చెలరేగాయి. దట్టంగా పొగ అలుముకొని ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. పేలుడు ధాటికి పలువురు కార్మికుల మృతదేహాలు ఛిద్రమయ్యాయి.కార్మికులు ప్రాణ భయంతో బయటకు పరుగులు తీశారు. భారీ శబ్దంతో సమీప గ్రామాల ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఫార్మా సెజ్ లోని అగ్నిమాపక యంత్రం సహా చుట్టుపక్కల నుంచి మరో 11 యంత్రాలు వచ్చి మంటలను అదుపు చేశాయి. క్షతగాత్రులను చికిత్స కోసం అనకాపల్లిలోని వేర్వేరు ఆసుపత్రులకు తరలించారు. కాలిన గాయాలతో ఏడుగురు మృతి చెందగా, మొదటి అంతస్తు శ్లాబు కింద పడి ఏడుగురు మృతి చెందారు. గాయపడ్డ వారిలో ఐదుగురు 60 శాతానికి పైగా కాలిన గాయాలతో ఉన్నట్టు తెలుస్తోంది. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాదం జరిగిన సమయంలో పరిశ్రమలో దాదాపు 300 మంది కార్మికులు ఉన్నట్టు సమాచారం. రియాక్టర్ పేలుడు ధాటికి పరిశ్రమలోని మొదటి అంతస్తు శ్లాబు కూలిపోయిందని, శిథిలాల కింద పలువురు చిక్కుకున్నట్టు కార్మికులు చెబుతున్నారు. మూడో అంతస్తులో చిక్కుకున్న కార్మికులను క్రేన్ సాయంతో బయటకు తీసుకొచ్చారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, అగ్నిమాపక సిబ్బందితో ఘటనా స్థలిలో సహాయక చర్యలు కొనసాగుతన్నాయి.

**అచ్యుతాపురం ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**

అచ్యుతాపురం సెజ్ ప్రమాద ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై కలెక్టర్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తక్షణం సహాయక చర్యలు చేపట్టాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. రియాక్టర్ పేలుడు ఘటన దురదృష్టకరమని కార్మికశాఖ మంత్రి సుభాష్ అన్నారు. భారీగా పొగవల్ల సహాయక చర్యలకు ఆటంకమేర్పడిందని తెలిపారు. ఘటనాస్థలిలో కలెక్టర్, ఎస్పీ పరిస్థితిని సమీక్షిస్తున్నారని, మృతుల వివరాలు తెలిసేందుకు కొంత సమయం పడుతుందని చెప్పారు.

**మృతుల వివరాలు...**

1. వి. సన్యాసినాయుడు (50), ప్లాంట్ ఏజీఎం
2. రామిరెడ్డి, ల్యాబ్ హెడ్
3. హారిక కెమిస్ట్
4. పార్థసారథి(23), ప్రొడక్షన్ ఆపరేటర్
5. వై. చిన్నారావు, ప్లాంట్ హెల్పర్
6. పి.రాజశేఖర్ (22)
7. మోహన్, ఆపరేటర్
8. గణేష్, ఆపరేటర్
9. హెచ్. ప్రశాంత్
10. ఎం. నారాయణరావు.. మరో నలుగురి వివరాలు తెలియాల్సి ఉంది.

## గ్రూప్ 1 పరీక్షపై మంత్రి లోకేష్‌కు మరో మంత్రి లోకేష్ కీలక వినతి



అమరావతి: ఏపీపీఎస్సీ గ్రూప్ 1 పరీక్ష రాసిన విద్యార్థుల ఎంపికకు సంబంధించి వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఇవాళ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు కీలక విజ్ఞప్తి చేశారు.ఇప్పటికే రాష్ట్రంలో విద్యార్థులతో పాటు పలు వర్గాల నుంచి వినతులు వస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో ఇవాళ వైద్యారోగ్యమంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా ఎక్స్ లో ఓ పోస్టు పెట్టారు. మంత్రి నారా లోకేష్ జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు.గ్రూప్-2 తరహాలోనే ఏపీపీఎస్సీ గ్రూప్-1కు 1:100 విధానాన్ని అమలు చేయాలని అభ్యర్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారని వైద్యమంత్రి సత్యకుమార్ యాదవ్ తన ట్వీట్ లో తెలిపారు. 2020 %ఌ%2023 మెయిన్ పరీక్షల నిర్వహణలో గత ప్రభుత్వంలో పారదర్శకత లేకపోవడం, సిలబస్ పేరుతో గందరగోళం, గ్రూప్ 2 మరియు గ్రూప్ 1 ప్రిలిమ్స్ మధ్య తక్కువ సమయం.. ప్రశ్నపత్రంలో అనువాద సమస్యలు తలెత్తా యని గుర్తు చేశారు.గత నోటిఫికేషన్ మరియు గ్రూప్ 2 తో పోలిస్తే తక్కువ పోస్టులు ఉన్నందున గ్రూప్-1 ఫలితాలకు 1:50 విధానాన్ని అమలు చేయడం వల్ల తెలుగు మాధ్యమం విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరగడానికి ఆస్కారం ఉందని ఆయన తెలిపారు. దీన్ని పరిగణలోకి తీసుకుని గ్రూప్ 1 అభ్యర్థుల సమస్యకు సానుకూల మైన పరిష్కారాన్ని ఇచ్చే అంశాన్ని పరిశీలించగలరంటూ మంత్రి నారా లోకేష్ ను ట్యాగ్ చేస్తూ సత్యకుమార్‌యాదవ్ ట్వీట్ చేశారు.

## నిబంధనల అమలులో విఫలం..

### ట్రాఫిక్ పోలీసులపై ఏపీ హైకోర్టు ఆగ్రహం





అమరావతి: హెల్మెట్ ధరించాలనే నిబంధన అమలులో ట్రాఫిక్ పోలీసులపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మోటార్ వాహన చట్టం నిబంధనలు పాటించేలా ఆదేశించాలని కోరుతూ న్యాయవాది తాండవ యోగేశ్ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు.ఎలక్ట్రానిక్ విజిలెన్స్ ఉండాలని పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం.. చాలా మంది వాహనదారులు హెల్మెట్ ధరించట్లేదని వ్యాఖ్యానించింది. నిబంధనలు అమలు చేయడంలో పోలీసులు విఫలమవుతున్నారని మండిపడింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించింది. తదుపరి విచారణను హైకోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది.

## నిఘా నేత్రంతో నేరాలకు అడ్డుకట్ట




అమరావతి: గత వైకాపా ప్రభుత్వం శాంతి భద్రతలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, నేరాలు విపరీతంగా పెరిగాయని హోం మంత్రి అనిత విమర్శించారు. మహిళా భద్రత సహా, వివిధ నేరాల్లో చేపట్టాల్సిన చర్యలపై సీఎం సమీక్ష చేశారన్నారు.ప్రతి పోలీసు స్టేషన్ వద్ద 6 సీసీ కెమెరాలు పెట్టాలని సుప్రీంకోర్టు చెప్పిందని, అయినా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన నిధులు తక్షణం విడుదల చేయాలని సీఎం ఆదేశించారని చెప్పారు. నేర పరిశోధనలో కీలకమైన వేలి ముద్రల గుర్తింపు కోసం కూడా గత ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోలేదని మండిపడ్డారు.ఏపీలో 15వేల సీసీ కెమెరాలు ఉన్నాయి కానీ, గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఎన్ని పనిచేస్తున్నాయన్నది తెలియని పరిస్థితి ఉందన్నారు. నేరాలు జరిగే అవకాశాలు ఉన్న ప్రాంతాలు, మహిళా కళాశాలలు, మెడికల్ కళాశాలలు, బస్టాండు, రైల్వే స్టేషన్లు ఇలా వివిధ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారన్నారు. పోలీసులకు కొత్త వాహనాలు కొనుగోలుకు సీఎం నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు. గంజాయి సాగు, రవాణా లను గుర్తించి చర్యలు చేపట్టాలని సీఎం సూచించారని, గంజాయి నియంత్రణకు రాష్ట్ర వ్యాప్త ర్యాలీ నిర్వహించేందుకు నిర్ణయించినట్లు చెప్పారు. యాంటి నార్కోటిక్స్ టాస్క్ ఫోర్సు కూడా ఏర్పాటు చేశామన్నారు. సైబర్ నేరాల సంఖ్య ఎక్కువగా పెరిగిందని, దీన్ని అరికట్టేలా ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ స్టేషన్ ఏర్పాటుకు నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు.

## గగనతలంలో యుద్ధ విమానం నుంచి జారిపడ్డ సామగ్రి..!



దిల్లీ: భారత వైమానిక దళానికి చెందిన యుద్ధవిమానం గగనతలంలో ఉండగా అనుకోని పరిస్థితి ఎదురైంది. అందులో నుంచి సామగ్రి జారిపడిందని ఐఏఎఫ్ వెల్లడించింది.సాంకేతిక లోపమే ఇందుకు కారణమని తెలిపింది. బుధవారం రాజస్థాన్‌లోని జైసల్మేర్ జిల్లాలో పోఖ్రాన్ ఫైరింగ్ రేంజ్ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ సామగ్రి జారిపడిన ప్రదేశం నిర్మానుష్యంగా ఉండటంతో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదని పేర్కొంది.దీనిపై ఐఏఎఫ్ విచారణకు ఆదేశించింది. అయితే పడిపోయిన ఆ సామగ్రి ఏంటో మాత్రం వెల్లడించలేదు. ఎయిర్ స్టోర్ పడినప్పుడు పెద్ద శబ్దం వినిపించడంతో.. ఏం జరిగిందో తెలుసుకునేందుకు దగ్గర్లోని స్థానికులు అక్కడికి చేరుకున్నారు. అక్కడ ఒక వస్తువు ముక్కలు కనిపించినట్లు పోలీసులు తెలిపారు.

## పోలెండ్‌లో దిగిన భారత ప్రధాని.. 45ఏళ్లలో తొలిసారి!

రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పోలెండ్ చేరుకున్నారు. భారత్, పోలెండ్‌ల మధ్య దౌత్య సంబంధాలకు 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని మోదీ అక్కడ పర్యటిస్తున్న విషయం తెలిసిందే.అయితే, గత 45ఏళ్లలో భారత ప్రధాని పోలెండ్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. చివరిసారిగా 1979లో నాటి భారత ప్రధాని మొరార్జీ దేశాయ్ పోలెండ్‌ను సందర్శించారు. రెండు రోజులపాటు పోలెండ్‌లో పర్యటించనున్న మోదీ.. అక్కడ నుంచి ఉక్రెయిన్ వెళ్లనున్నారు. ఆగస్టు 23న ప్రత్యేక రైలులో సుమారు 10 గంటలు ప్రయాణించి కీవ్ చేరుకుంటారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో సమావేశమై తిరిగి మళ్లీ రైలు మార్గంలోనే పోలెండ్ చేరుకుంటారు. అనంతరం పర్యటన ముగించుకొని స్వదేశానికి



తిరిగొస్తారు.తన విదేశీ పర్యటన రెండు దేశాలతో విస్తృతమైన సంబంధాలకు ఉపయోగపడుతుందని, రాబోయే రోజుల్లో మరింత శక్తివంతమైన బంధాన్ని నెలకొల్పడానికి దోహదపడుతుందని తాను విశ్వసిస్తున్నట్లు భారత్ నుంచి బయలుదేరే సమయంలో ప్రధాని మోదీ పేర్కొన్నారు. గత రెండేళ్లుగా ఉక్రెయిన్-రష్యా మధ్య కొనసాగుతున్న యుద్ధం వేళ ప్రధాని మోదీ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

## రెండోసారి పోలీసుల ఎదుట విచారణకు హాజరైన మాజీ మంత్రి జోగి రమేశ్

అమరావతి: చంద్రబాబు నివాసంపై దాడి కేసులో వైకాపా నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ రెండో సారి పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. దాడి సమయంలో జోగి రమేశ్ వినియోగించిన చరవాణి, సిమ్ కార్డు వివరాలు అందజేయాలని మూడు రోజుల క్రితం పోలీసులు నోటీసులు అందజేశారు.దీనిపై ఆయన న్యాయవాది వెంకటేశ్వరశర్మ నిన్న మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్‌కు వచ్చి వివరాలు అందించారు.నిందితుడి నుంచి చరవాణి, సిమ్ కార్డు వివరాలు తీసుకోవద్దని పలు కేసులలో హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులు ఇచ్చాయని, వాటి ఉదాహరణలను న్యాయవాది వెంకటేశ్వరశర్మ పోలీసులకు అందించారు. దీనిపై సంతృప్తి చెందని పోలీసులు జోగి రమేశ్ స్వయంగా వచ్చి వాటి వివరాలు అందజేయాలని ఈనెల 20న సాయంత్రం మళ్లీ ఆయనకు నోటీసులు జారీ చేశారు. దీంతో జోగి రమేశ్ బుధవారం పోలీసుల ముందు విచారణకు హాజరయ్యారు. ఆయనతోపాటు మాజీ అదనపు అడ్వొకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి,



ఫైబర్ నెట్ మాజీ చైర్మన్ గౌతమ్ రెడ్డి, న్యాయవాది వెంకటేశ్వరశర్మ మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్‌కు వచ్చారు.



## రాజకీయ కక్షలకు కోర్టులను వేదిక చేసుకోవద్దు..

### ఆళ్ల పిటిషన్లను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

దిల్లీ: ఓటుకు నోటు కేసులో వైకాపా నేత ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన రెండు పిటిషన్లను సుప్రీం కోర్టు కొట్టివేసింది. (మిగతా 3వ పేజీలో)

## ఏపీలో నకిలీ యూనివర్సిటీలపై యూజీసీ ప్రకటన..




అమరావతి: విద్యార్థులలో విజ్ఞానాన్ని నింపి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత యూనివర్సిటీల పైన ఉంటుంది. అయితే అటువంటి యూనివర్సిటీలలో కూడా ఫేక్ యూనివర్సిటీలు ఉన్నాయని తాజాగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ దేశంలోని నకిలీ యూనివర్సిటీలకు సంబంధించిన డేటాను విడుదల చేసింది.దేశవ్యాప్తంగా 21 ఫేక్ యూనివర్సిటీలు ఉన్నాయని యుజీసి ప్రకటించింది. ఇందులో ఏపీలో రెండు యూనివర్సిటీలు ఉన్నాయని తెలిపింది.ఈ సంవత్సరం మే నాటికి దేశంలో 21నకిలీ యూనివర్సిటీలు ఉన్నట్టు గుర్తించిన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఈ యూనివర్సిటీలు జారీచేసే డిగ్రీలు చెల్లుబాటు కావని పేర్కొంది. ఈ యూనివర్సిటీలకు డిగ్రీలు ప్రధానం చేసే అధికారం లేదని వెల్లడించింది. ఇక దేశవ్యాప్తంగా ఉన్న నకిలీ యూనివర్సిటీలలో దేశ రాజధాని ఢిల్లీలో అత్యధికంగా 8యూనివర్సిటీలు ఉన్నాయని, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో నాలుగు, ఏపీ, కేరళ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో రెండు చొప్పున ఉన్నాయని యుజిసి పేర్కొందిఅంతేకాదు కర్ణాటక, పుదుచ్చేరి, మహారాష్ట్రలో ఒక్కొక్క యూనివర్సిటీ చొప్పున ఫేక్ యూనివర్శిటీలు ఉన్నట్టుగా వెల్లడించింది. ఇక యుజిసి ప్రకటించిన నకిలీ విశ్వవిద్యాలయాల జాబితా విషయానికి వస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గుంటూరు కాకుమాను వారి తోటలో ఉన్న క్రైస్ట్ టెస్టమెంట్ డీమ్డ్ యూనివర్సిటీ, విశాఖపట్నం ఆంధ్ర ప్రదేశ్ బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియా 2 నకిలీ యూనివర్సిటీలుగా తేల్చింది.దేశ రాజధాని ఢిల్లీలో ఢిల్లీ ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అండ్ ఫిజికల్ హెల్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం, ఢిల్లీ కమర్షియల్ యూనివర్సిటీ లిమిటెడ్ దర్యాగంజ్, ఢిల్లీ ఐక్యరాజ్యసమితి విశ్వవిద్యాలయం, ఢిల్లీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఢిల్లీ ఒకేషనల్ యూనివర్సిటీ, ఢిల్లీ ఆధ్యాత్మిక విశ్వవిద్యాలయం, ఢిల్లీ విశ్వకర్మ ఓపెన్ యూనివర్సిటీ ఫర్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్, ఢిల్లీ ఏడిఆర్ సెంట్రిక్ జ్యురిడికల్ యూనివర్సిటీలు ఫేక్ యూనివర్సిటీలని తేల్చింది.ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని గాంధీ హిందీ విద్యాపీఠం, నేతాజీ సుభాష్ చంద్రబోస్ విశ్వవిద్యాలయం ఓపెన్ యూనివర్సిటీ, (మిగతా 3వ పేజీలో)

# ఎడిటోరియల్

## లంకలో ఎన్నికల సందడి

చాన్నాళ్లుగా అందరూ ఎదురుచూస్తున్న శ్రీలంక అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో మరో అడుగు ముందుకు పడింది. వచ్చే నెల 21న జరగబోతున్న ఎన్నికల్లో 39 మంది అభ్యర్థులు ఖరారయ్యారు.శ్రీలంక దివాలా తీసి ఎంతటి విపత్కర పరిస్థితులో చిక్కుకున్నదో అందరికీ తెలుసు. 2022లో అధ్యక్ష భవనంపై, పార్లమెంటుపై ప్రజానీకం దాడి చేయటంతో అప్పటి అధ్యక్షుడు గొటబయ రాజపక్స, ఆయన కుటుంబ పరివారం దేశం విడిచి పరారయ్యారు.అంతకు మూడేళ్ల ముందు జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో గొటబయ, ఆ తర్వాత జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ప్రధానిగా ఆయన సోదరుడు మహిందా రాజపక్స తిరుగులేని మెజారిటీతో ఎన్నికయ్యారు. ఈమధ్య బంగ్లాదేశ్‌లో అచ్చం ఇలాంటి ఘటనలే జరిగి ప్రధాని షేక్ హసీనాకు పదవీభ్రష్టత్వం తప్పలేదు. రెండేళ్లనాటి శ్రీలంక పరిణామాలు చూశాకైనా ఆమె జాగ్రత్తగా అడుగులు వేసివుంటే ఇలా జరిగేది కాదు. శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో అభ్యర్థులుగా ఉన్నవారు తమ గతాన్ని మాత్రమే కాదు... బంగ్లాదేశ్ వర్తమానాన్ని కూడా గమనంలోకి తీసుకోవాల్సివుంటుంది.ఏవో సాకులు చెప్పి ఎన్నికలు వాయిదా వేసే సంస్కృతి శ్రీలంకలో ఏనాటి నుంచో కొనసాగు తోంది. ప్రస్తుత అధ్యక్షుడు రనిల్ విక్రమసింఘే ప్రధానిగా ఉన్నప్పుడు 2017లో ప్రొవిన్షియల్ కౌన్సిళ్ల ఎన్నికలను వాయిదా వేశారు. అప్పటికి ఏడేళ్ల నుంచి ఇదే వరస. చిత్రమేమంటే 2022లో అంతగా జనాగ్రహం చవిచూశాక కూడా దేశంలో ఎన్నాళ్ల నుంచో మూలనపడివున్న స్థానిక సంస్థల ఎన్నికలను నిధులు లేవన్న కారణంతో విక్రమసింఘే వాయిదా వేశారు.నిజానికి అధ్యక్ష ఎన్నికలు సైతం ఈ మాదిరే 'వాయిదా' తోవన పోతాయని చాలామంది అనుకున్నారు. వెంటనే ఎన్నికలు జరపాలంటూ వివిధ వర్గాలనుంచి నిరుడు డిమాండ్ వచ్చింది. కానీ దేశం ఇంకా ఆర్థికంగా కోలుకోలేదన్న కారణాన్ని చూపి వాయిదా వేశారు. మొత్తానికి ఎన్నికల కోలాహలం మొదలైంది.రెండున్నర దశాబ్దాల తర్వాత మొదటిసారిగా రాజపక్స కుటుంబం హవా లేకుండా ఎన్నికలు జరగబోతున్నాయి. తన కుటుంబం కోల్పోయిన పరువు ప్రతిష్ఠలను పునరుద్ధరించటమే ధ్యేయంగా మాజీ ప్రధాని మహిందా రాజపక్స తనయుడు 38యేళ్ల నామల్ రాజపక్స శ్రీలంక పొదుజన పెరమున(ఎస్ఎల్‌పీపీ) తరఫున పోటీ చేస్తున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు రనిల్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఆయన అయిదు దశాబ్దాలు యునైటెడ్ నేషనల్ పార్టీ (యూఎన్‌పీ) నాయకుడిగావున్నా స్వతంత్రుడిగా నిలబడ్డారు.గతంలో యూఎన్‌పీని చీల్చి సమగి జన బల వేగయ (ఎస్‌జేబీ) పార్టీని స్థాపించి ప్రస్తుతం పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సజిత్ ప్రేమదాస కూడా అధ్యక్ష స్థానానికి పోటీపడుతున్నారు. అయితే ఇతరుల కన్నా వామపక్ష అనుకూల నేషనల్ పీపుల్స్ పవర్ పార్టీ (ఎన్‌పీపీ) అధినేత అనూర కుమార దిస్సానాయకే విజయావకాశాలు ఎక్కువని లంకలో ప్రధాన సర్వే సంస్థ ఇనిస్టిట్యూట్ ఫర్ హెల్త్ పాలసీ (ఐహెచ్‌పీ) చెబుతోంది.అదే నిజమైతే దేశ రాజకీయాలు కొత్త మలుపు తిరగటం ఖాయం. మొదటి నుంచీ ఎస్ఎల్‌పీపీ, యూఎన్ పీలే ప్రధాన పక్షాలుగా పోటీపడుతున్నాయి. కానీ 2020 పార్లమెంటు ఎన్నికలకు ముందు సజిత్ ప్రేమదాస నిష్క్రమించాక ఆ పార్టీ దయనీయ స్థితిలో పడిపోయింది. ఆ ఎన్నికల్లో యూఎన్‌పీకి దక్కింది కేవలం ఒక్క స్థానం మాత్రమే.దశాబ్దాలుగా అనుసరించిన విధానాల వల్ల దేశం ఆర్థికంగా చాలా గడ్డు స్థితిలో పడిందన్నది వాస్తవం. ముఖ్యంగా రాజపక్స సోదరుల హయాంలో తమిళ టైగర్లను అణిచేయటానికి సాయం చేసిన దగ్గర్నుంచి చైనా పలుకుబడి విస్తరించింది. ఆ తర్వాత మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆర్థికసాయం అందించే నెపంతో అది భారీయెత్తున అప్పులిచ్చింది. క్రికెట్ స్టేడియం, విమానాశ్రయం, హంబన్‌తోటా నౌకాశ్రయం వంటివన్నీ చైనా నిర్మాణరంగ నిపుణుల నేతృత్వంలో కళ్లు చెదిరే రీతిలో నిర్మించారు.కానీ వీటి బకాయిలు తీర్చడానికొచ్చేసరికి అంతా తారుమారైంది. చివరకు హంబన్‌తోటాలో అనుకున్న రీతిలో కార్యకలాపాలు పుంజుకోకపోవటంతో దాన్ని చైనాకే 99 యేళ్ల లీజుకు ఇవ్వాల్సివచ్చింది. దేశాన్ని చైనాకు తాకట్టు పెడుతున్నారని విపక్షాలు చేసిన ఆరోపణలన్నీ రాజపక్స సోదరులు తీసుకొచ్చిన మెజారిటీవాదం, దేశభద్రత వగైరా అంశాలతో కొట్టుకు పోయాయి. కానీ మూడేళ్లకే ప్రజలకు తత్వం బోధపడి తిరుగుబాటు చేశారు.2022లో దేశం దివాలా తీశాక అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) దాదాపు 300 కోట్ల డాలర్ల రుణం ఇచ్చింది. అయితే ఆర్థిక రంగంలో పెనుమార్పులు తీసుకురావాలన్న షరతు విధించింది. వ్యవస్థాగత సర్దు బాట్ల పేరుతో ఆ ప్రక్రియ ప్రస్తుతం అమలవుతోంది కూడా. కనుక ఎన్నికల అనంతరం విజేత ఎవ రైనా ఈ ప్రక్రియను కొనసాగించాల్సిందే.ప్రస్తుత అభ్యర్థుల్లో ఎన్‌పీపీ అధినేత అనూర కుమార దిస్సానాయకే ఒక్కరే అవినీతి మరక అంటని నేత. కావడానికి వామపక్ష అనుకూల సంస్థే అయినా సింహళ జాతీయవాదాన్ని ప్రవచించే జనతా విముక్తి పెరుమున రాజకీయ విభాగమే ఎన్‌పీపీ. ఒకవక్క తన పూర్వపు ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవాలని చూసే చైనా... మొదటి నుంచీ లంకకు అన్ని విధాలా తోడ్పడుతున్న భారత్ ఈ ఎన్నికల సరళిని జాగ్రత్తగా గమనిస్తున్నాయి.ఇప్పటికే బంగ్లాలో భారత్ అనుకూల నేత హసీనా పదవి కోల్పోయారు. ఇదే అదనుగా లంకలో మళ్లీ తన హవా కొనసాగించాలని చైనా చూస్తోంది. అయితే చైనా వల్లే అప్పుల ఊబిలో కూరుకుని నిండా మునిగిన లంకలో అదంత సులభం కాదు. ఏదేమైనా జనామోదంతో ఏర్పడే ప్రభుత్వం వల్లే శ్రీలంక ప్రస్తుత కష్టాలు తీరతాయి.

## శాంతి సమ సమాజ స్థాపనే మానవతా సేవ సంస్థ ధ్యేయం

రాయల్ జర్నలిజం ( చెన్నూరు ) ఆగస్టు 21 : శాంతి సమ సమాజ స్థాపనే ధ్యేయమని మానవత సేవా సంస్థ కేంద్ర డైరెక్టర్ ఏ. రామాంజనేయులు రెడ్డి తెలిపారు. మానవత సంస్థ వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక శ్రీ సీతారామ నామ క్షేత్రం నుండి చెన్నూరు పాత బస్టాండ్ వరకు ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలసి శాంతి ర్యాలీ నిర్వహించారు, అనంతరం పాత బస్టాండ్ నందు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర డైరెక్టర్ ఏ.రామాంజ నేయులు రెడ్డి మాట్లాడుతూ, 2004 సంవత్సరంలో పశ్చిమగోదావరి జిల్లాలో మానవతా సేవా సంస్థ ఆవిర్భవించడం జరిగిందన్నారు. ఆ సంస్థ నేడు రాష్ట్రవ్యాప్తంగా 119 శాఖలుగా విస్తరించి అరవై తొమ్మిది వేల మంది సభ్యులు గా చేరి శాంతి సమా సమాజ స్థాపనే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఐ పురుషోత్తమ రాజు మాట్లాడుతూ మానవ విలువలు దిగజారి పోతున్న నేటి సమాజంలో మానవత సేవ సంస్థ ద్వారా ఒక విలువలతో కూడిన సరికొత్త సమాజం కొరకు సంస్థ సభ్యులు పాటుపడడం జరుగుతుందన్నారు. స్వార్థమే ధ్యేయంగా నడుస్తున్న నేటి సమాజంలో నిస్వార్థంగా ప్రజా సేవే లక్ష్యంగా మానవత సేవా సంస్థ ద్వారా ఒక విలువలతో కూడిన సరికొత్త సమాజ నిర్మాణం కొరకు పనిచేస్తున్న మానవత్వం కలిగిన ప్రతి ఒక్క సభ్యులను ఆయన అభినందించారు, మానవతా సేవా సంస్థ లో మానవత్వం కలిగిన ప్రతి ఒక్కరు సభ్యులుగా చేరి ఒక నూతన సమాజ మనమే లక్ష్యంగా పాటుపడాలని ఆయన తెలిపారు. కష్టాలలో ఉన్న ప్రజల కన్నీరు తుడచి వారి కష్టాలలో పాలుపంచుకోవడమే మానవత సేవ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన తెలియజేశారు. మానవత సేవ సంస్థ మండల అధ్యక్షులు బసిరెడ్డి మాట్లాడుతూ, మానవతా సేవా సంస్థకు ఎంతోమంది తమ సేవలను అందించడం జరుగుతున్నదని అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ, రక్తదాన శిబిరాలు, బాడీ ఫ్రీజర్లు, శాంతిరథాలు, అంబులెన్స్ సౌకర్యాలు, అలాగే వివిధ పరీక్షలలో మెరిట్ సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు వంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ, ఎంపీపీ చీర్ల సురేష్ బాబు, కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, కల్లూరి విజయభాస్కర్ రెడ్డి, ఆవుల భయపు రెడ్డి.ఇంది రెడ్డి శివారెడ్డి, ఆకుల ప్రసాద్ బాబు, శ్రీనివాసరాజు, చాణక్య,ఆటో బాబు, ప్రతాపరెడ్డి ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాటి విలేఖరికి ఆర్థిక సహాయం అందించిన "ఫ్రెండ్స్"



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 21 : అనారోగ్యంతో బాధపడుతున్న ఓ దినపత్రిక విలేఖరి సుభానికి ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు అన్నారు. అనారోగ్యంతో బాధపడుతు గుంటూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రిపోర్టర్ సుభాని కి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేలను బుధవారం అందజేసి పరామర్శించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ పత్రికా విలేఖరిగా ఎందరు పేదల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించిన సుభాని అనారోగ్యం బారిన పడటం బాధాకరమైన విషయం అన్నారు. తమ స్నేహితుల సహాయ సహకారాలతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పదివేల రూపాయలను వైద్య ఖర్చులకు అందించామని వివరించారు. విలేఖరిగా చేస్తూ అనారోగ్య బారిన పడిన విషయం తెలుసుకున్న మాజీ శాసన మండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివ నారాయణ, వివిధ రకాలుగా సుభాని వైద్య ఖర్చులకు నగదు అందజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరగా అనారోగ్య బారినపడిన సుభాని కోరుకుని ఇంటికి రావాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మద్దిబోయిన గోపి కార్యదర్శి బత్తుల సురేష్, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు, సభ్యులు భీమా కోటేశ్వరరావు, బొగ్గవరపు శివ, యాశం రాజ రమేష్, బుర్ర వసంతరావు, ఓటికుండల లక్ష్మణరావు,బుర్ల సురేష్, బండి శ్రీనివాసరావు, పులిపాటి అమ్మయ్య,విన్నకోట శ్రీనివాసరావు, తన్నీరు గోపి తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసం దళితులలో చిచ్చు పెట్టడం తగదు

రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) ఆగస్టు 21 : రామసముద్రం మండలం నందు మలమానాడు మండల మాల మహానాడు అధ్యక్షులు కృష్ణప్ప ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాల అర్పించి భారత్ బందుకు శ్రీకారం చుట్టారు.మండల కేంద్రంలో శాంతియుతంగా రామసముద్రం టు పుంగనూరు రహదారిపై ఉదయం 7 గంటల నుంచి శాంతియుతంగా ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. తదుపరి అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించి చేశారు. వద్దురా వద్దురా వర్గీకరణ వద్దురా అంటూ మాలల పంతం మోడీ అంతం అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు కృష్ణప్ప మాట్లాడుతూ దళితుల ఐక్యతను దెబ్బ తీసేవిధంగా ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగానికి విరుద్ధమని ఇది సుప్రీం ఇచ్చిన తీర్పు కాదని దళితులను విడగొట్టేందుకు, రిజర్వేషన్లు ఎత్తివేసేందుకు కుట్రలు చేస్తూ ఇచ్చిన తీర్పు అని ఆవేదన వ్యక్తం చేశారు.అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్,మాట్లాడుతూ సుప్రీంకోర్టు గొప్పద,రాజ్యాంగం గొప్పదా అని ప్రశ్నించారు,ఇప్పుడు సుప్రీం కోర్టు ఇచ్చిన వర్గీకరణ పై ఎస్సీ వర్గీకరణ అనేది రాష్ట్రాలకు అధికారం లేదని పార్లమెంట్ 1/3 వంతు ఆమోదం తెలపాలని ఈ విషయం చాలా సంవత్సరాల నుండి ప్రతి ఒక్క జస్టిస్ వారు తెలుపుతూనే ఉన్నారు.అలాగే ప్రభుత్వాలు కూడా తెలిపినాయి ఇప్పుడు వచ్చిన మోడీ ప్రభుత్వం మను వాదంతో రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మనువాదం తేవాలని చూస్తూ ఎస్సీలను విడకుట్టి వర్గీకరణ చేస్తామని తెలుపుతున్నారు. 341 ఆర్టికల్ ప్రకారం ఆర్టికల్ 14 ప్రకారం వర్గీకరణ జరగదని తెలిపారు.వర్గీకరణ అనేది పార్లమెంట్ ఆమోదంతో జరుగుతుందని మోడీ చెప్పిందే ఇప్పుడు కోర్టులు కూడా వారి మాట ప్రకారం చేస్తామని అనుకుంటున్నారు. సమత సైనిక దళ్ వ్యవస్థాపకులు జయరాజు మాట్లాడుతూ వర్గీకరణ అనే విషయం సున్నితమైనదని దేశంలోనే ప్రథమమైనదిని ఇది అన్ని రాష్ట్రాల్లో మాల మహానాడు ఉద్యమాలు రాస్తారోకోలు ప్రారంభిస్తామని మాలలు అందరూ ఒక తాటిపైకి వచ్చి ఈ యొక్క వర్గీకరణను అడ్డుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు నారాయణస్వామి,జై రాజు,శివశంకర్, రాజప్ప,బాలాజీ,మినికి నాగరాజా, మెకానిక్ వెంకటేష్, గుర్రప్ప, శివ, కురజల సత్యనారాయణ, రాజి,రమణప్ప, శేషాద్రి, నరసింహులు, వీరభద్రప్ప, వెంకటరమణ, పవన్, జై రాజు, బాలాజీ, రామాంజులు, చౌడప్ప, మాల మహానాడు కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నారు.



## శాంతి సమ సమాజ స్థాపనే- మానవతా సేవ సంస్థ ధ్యేయం

రాయల్ జర్నలిజం ( చెన్నూరు ) ఆగస్టు 21 : శాంతి సమ సమాజ స్థాపనే ధ్యేయమని మానవత సేవా సంస్థ కేంద్ర డైరెక్టర్ ఏ. రామాంజనేయులు రెడ్డి తెలిపారు. మానవత సంస్థ వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక శ్రీ సీతారామ నామ క్షేత్రం నుండి చెన్నూరు పాత బస్టాండ్ వరకు ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలసి శాంతి ర్యాలీ నిర్వహించారు, అనంతరం పాత బస్టాండ్ నందు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర డైరెక్టర్ ఏ.రామాంజనేయులు రెడ్డి మాట్లాడుతూ, 2004 సంవత్సరంలో పశ్చిమగోదావరి జిల్లాలో మానవతా సేవా సంస్థ ఆవిర్భవించడం జరిగిందన్నారు. ఆ సంస్థ నేడు రాష్ట్రవ్యాప్తంగా 119 శాఖలుగా విస్తరించి అరవై తొమ్మిది వేల మంది సభ్యులు గా చేరి శాంతి సమా సమాజ స్థాపనే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఐ పురుషోత్తమ రాజు మాట్లాడుతూ, మానవ విలువలు దిగజారి పోతున్న నేటి సమాజంలో మానవత సేవ సంస్థ ద్వారా ఒక విలువలతో కూడిన సరికొత్త సమాజం కొరకు సంస్థ సభ్యులు పాటుపడడం జరుగుతుందన్నారు. స్వార్థమే ధ్యేయంగా నడుస్తున్న నేటి సమాజంలో నిస్వార్థంగా ప్రజా సేవే లక్ష్యంగా మానవత సేవా సంస్థ ద్వారా ఒక విలువలతో కూడిన సరికొత్త సమాజ నిర్మాణం కొరకు పనిచేస్తున్న మానవత్వం కలిగిన ప్రతి ఒక్క సభ్యులను ఆయన అభినందించారు, మానవతా సేవా సంస్థ లో మానవత్వం కలిగిన ప్రతి ఒక్కరు సభ్యులుగా చేరి ఒక నూతన సమాజ మనమే లక్ష్యంగా పాటుపడాలని ఆయన తెలిపారు. కష్టాలలో ఉన్న ప్రజల కన్నీరు తుడచి వారి కష్టాలలో పాలుపంచుకోవడమే మానవత సేవ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన తెలియజేశారు. మానవత సేవ సంస్థ మండల అధ్యక్షులు బసిరెడ్డి మాట్లాడుతూ, మానవతా సేవా సంస్థకు ఎంతోమంది తమ సేవలను అందించడం జరుగుతున్నదని అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ, రక్తదాన శిబిరాలు, బాడీ ఫ్రీజర్లు, శాంతిరథాలు, అంబులెన్స్ సౌకర్యాలు, అలాగే వివిధ పరీక్షలలో మెరిట్ సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు వంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ, ఎంపీపీ చీర్ల సురేష్ బాబు, కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, కల్లూరి విజయభాస్కర్ రెడ్డి, ఆవుల భయపు రెడ్డి, ఇంది రెడ్డి శివారెడ్డి, ఆకుల ప్రసాద్ బాబు, శ్రీనివాసరాజు, చాణక్య, ఆటో బాబు, ప్రతాపరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ సభలు, ఉచిత ఇసుక విధానం అమలు పై సమీక్ష



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 21 : రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం అమలు,ఈనెల 23 నుండి జరిగే గ్రామ సభలపై బుధవారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పాల్గొన్నారు. వారితోపాటు జాయింట్ కలెక్టర్ బి సుబ్బారావు , జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్, భూగర్భ గనులు శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా, ఆర్థిక శాఖ కార్యదర్శి కెవివి.సత్యనారాయణ, భూగర్భ గనులు శాఖ కమీషనర్ ప్రవీణ్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### విఆర్డీఎస్ సురేంద్రారెడ్డి



రాయల్ జర్నలిజం ( వీరబల్లి ) ఆగస్టు 21 : ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని విఆర్డీఎస్ సురేంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎస్డీకేఆర్ డిగ్రీ కళాశాల యందు ప్రజా చైతన్య సేవ సంఘము ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు ఎయిడ్స్ నివారణ "మీకు తెలుసా" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పీసీఎస్ఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ %ు%.స్వాతి గారు ,విఆర్డీఎస్ సురేంద్రారెడ్డి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది ఎలా వ్యాపించదు ఎయిడ్స్ వ్యాధి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి తదితర అంశాలను ఆమె వివరించారు అలాగే ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్నచూపు చూడకుండా సమాజంలో కలిసిమెలిసి జీవించే విధంగా సహకరించాలని ఆమె కోరారు ఎయిడ్స్ వ్యాధి మరియు సుఖ వ్యాధుల యొక్క వివరాలను తెలియజేశారు కండోమ్ యొక్క ఉపయోగాలు మరియు ఎయిడ్స్ యాక్ట్ 2017 ఏ ఆర్ టి మందులు ఏపీ ఎస్ ఏ సి ఎస్ యాప్ టోల్ ఫ్రీ నెంబర్ 1097 తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి సి ఎస్ ఎస్ సిబ్బంది మరియు కళాశాల సిబ్బంది గీత, అంజలి, లక్ష్మణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలి

### మడితాటి నరసింహారెడ్డి

రాయల్ జర్నలిజం ( రాయచోటి )ఆగస్టు 21: విద్యార్థులు చిన్ననాటి నుండేపోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలని, ఇతరులతో పోటీ పడినప్పుడే వారి ప్రతిభకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నమయ్య జిల్లా ప్రధానోపాధ్యాయులు, సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి అన్నారు. బుధవారం ఉదయం సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6,7,8, ,తరగతుల విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ , క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రపంచ అట్లాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రపంచ అట్లాస్ పుస్తకాన్ని క్షుణంగా చదివి అర్థం చేసుకోవడం ద్వారా ప్రపంచ విహంగ వీక్షణాన్ని చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్, శంకరయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పోటీతత్వాన్నిపెంపొందించుకోవాలి

### మడితాటి నరసింహారెడ్డి



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) ఆగస్టు 21 : విద్యార్థులు చిన్ననాటి నుండేపోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలని ఇతరులతో పోటీ పడినప్పుడే వారి ప్రతిభకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నమయ్య జిల్లా ప్రధానోపాధ్యాయులు, సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి అన్నారు. బుధవారం ఉదయం సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6,7,8 తరగతుల విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ , క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రపంచ అట్లాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రపంచ అట్లాస్ పుస్తకాన్ని క్షుణంగా చదివి అర్థం చేసుకోవడం ద్వారా ప్రపంచ విహంగ వీక్షణాన్ని చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్, శంకరయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పెదపూడి మండలంలో విజయవంతంగా ముగిసిన భారత బంద్



రాయల్ జర్నలిజం( పెదపూడి ) ఆగస్టు 21 : పెదపూడి మండల కేంద్రమైన పెదపూడి లో సుప్రీంకోర్టు అసంబద్ధ ఎస్సీ వర్గీకరణ తీర్పుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రకటించిన భారత బంద్ విజయవంతం అయ్యిందని దళిత సంఘాల ఐక్యవేదిక మాల సంఘాల నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరుల సమావేశంలో దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ అధికారం రాష్ట్రాలకు కట్టబెడుతూ ఇచ్చిన తీర్పు రాజ్యాంగం ప్రకారం రాజ్యాంగంలో పొందు పరిచినటువంటి ఆర్టికల్ 341 మరియు 342 ప్రకారం ఆర్టికల్ ప్రకారం మార్పు చేసే అధికారం పార్లమెంటుకు మరియు రాష్ట్రపతికి ఉన్న విశేష అధికారాలకు భంగం కలిగిస్తుందని రాష్ట్రపతి మరియు పార్లమెంట్ అధికారాలను కాలరాస్తూ ఇచ్చిన తీర్పు రాజ్యాంగం ప్రకారం ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉందని మాల సంఘం నాయకులు దళిత సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఈ వర్గీకరణ అనేది యావత్ భారతదేశం అంతా జరిగే విధంగా ఉండాలని కొన్ని రాష్ట్రాలకే పరిమితంగా చేయడం ఏ మాత్రం న్యాయబద్ధం కాదని దళిత సంఘ నాయకులు ఆందోళన చెందుతున్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ తీర్పును పునః సమీక్షించుకోవాలని, వర్గీకరణ అనేది అనేక అంశాల కలయికతో ముడిపడి ఉన్నదని ఆర్టికల్ 17 ప్రకారం అంటరానితనాన్ని నిషేధించిన భారతదేశంలో కుల వివక్షత అంటరానితనం సమాజంలో రాజ్య మేలుచున్నదని దళితులు ఆర్థికంగా అభివృద్ధి సాధించడానికి రిజర్వేషన్ల శాతం పెంచి వారి మానవ జీవిత మనుగడకు పునాదులు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ వర్గీకరణ అంశం వల్ల సోదర భావంతో ఉన్న ఎస్సీ ఎస్టీ కులాల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఉందని ప్రజాప్రతినిధులు నేతలు ఈ యొక్క అంశంపై దృష్టి సారించి దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా తగు చర్యలు తీసుకోవాలని దళిత సంఘం నేతలు నాయకులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈరోజు భారత బంద్ విజయవంతం అవ్వడానికి సహకరించిన నేతలకు నాయకులకు విద్యాసంస్థలకు వ్యాపార రంగ సంస్థలకు ప్రభుత్వ రంగ సంస్థలకు అధికారులకు దళిత సంఘాల ఐక్యవేదిక తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ ను కలిసిన ఎమ్మెల్యే ముత్తుముల



రాయల్ జర్నలిజం ( గిద్దలూరు ) ఆగస్టు 21 : విజయవాడలోని ఆర్టీసీ భవన్ లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ బ్రహ్మానంద రెడ్డి మరియు రవి వర్మ లను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు అంశాలను వారితో చర్చించారు. గిద్దలూరు ఆర్టీసీ బస్టాండ్ ను మరింత అభివృద్ధి చేయాలని, ప్రయాణికులకు మౌలిక వసతులను మెరుగు పరచాలని, నూతన బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని వారిని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ డైరెక్టర్స్ గిద్దలూరు ఆర్టీసీ అభివృద్ధికి సహకారం అందిస్తామన్నారు.

## లక్కిరెడ్డిపల్లి సీఐ గా బాధ్యతలు స్వీకరించిన వెంకట కొండారెడ్డి




రాయల్ జర్నలిజం ( లక్కిరెడ్డిపల్లి ) ఆగస్టు 21 : లక్కిరెడ్డిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా వెంకట కొండారెడ్డి బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా లక్కిరెడ్డిపల్లి సర్కిల్ పోలీస్ స్టేషన్కు బదిలీ అయ్యారు. లక్కిరెడ్డిపల్లె సిఐగా బాధ్యతలు చేపట్టిన కొండారెడ్డి మాట్లాడుతూ జిల్లా ఉన్నత అధికారుల ఆదేశం మేరకు మండలంలో ఎర్రచందనం, గుట్కా, స్మగ్లింగ్, గంజాయి, అక్రమ సార కాసేవారిని అక్రమంగా సార తరలించి వారిపై కేసులు బనాయించి వారిపై ముక్కు పాదం మోపుతామన్నారు. సర్కిల్ పరిధిలోని గాలివీడు, రామాపురం, లక్కిరెడ్డిపల్లె మండలాలకు చెందిన ప్రజలు, నాయకులతో కలిసి మెలిసి ఉండి సర్కిల్ పరిధిలో మంచి పేరు తీసుకొస్తామని అన్నారు. ఎవరైనా చట్టాలను అతిక్రమించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. యువత ఎక్కువగా వ్యసనాలకు లోను కాకుండా మంచి మార్గంలో వారిని నడిపించడానికి తన వంతు కృషి చేస్తామన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించేలా కృషి చేస్తానన్నారు. విధి నిర్వహణలో ఎస్ఐల తో పోలీస్ సిబ్బందికి తగిన విధంగా సూచనలు ఇచ్చి పై అధికారుల ఆదేశానుసారం నడుచుకుంటానని తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన



రాయల్ జర్నలిజం ( సంతమాగులూరు ) ఆగస్టు 21 : అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేసిన మాల మహానాడు మాల మహానాడు అధ్యక్షుడు కాంతారావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఎస్సీలకు ఇచ్చిన తీర్పును బట్టి ఈరోజు మేము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టాట్ వద్ద నిరసన చేయడం జరిగినది. ఈ నిరసన ఎస్సీలను చీల్చవద్దని డిమాండ్ చేస్తు ఈ వర్గీకరణ వల్ల అనే ఒక మందికి నష్టాలు జరిగే అవకాశం ఉంది దానికని మేమందరం కలిసి నిరసన తేవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంతమాగులూరు మండలం వికలాంగుల సంఘం అధ్యక్షుడు తోడేటి కోటేశ్వరరావు, అల్లడి రవికుమార్, తొట్టెంపూడి రామ్ ,టి రాజేష్ అల్లడి చిన్న ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# జర్నలిస్టుల స్థలాలనూ వదలని కబ్జాదారులు

### రాయచోటిలో నకిలీ డీ-పట్టాల కలకలం



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) ఆగస్టు 21 : రాయచోటి-మదనపల్లి రహదారి ప్రక్కన ఉన్న ఏ. జి. గార్డన్ వేదికగా గతకొన్ని రోజులుగా నకిలీ పట్టాలతో ప్రభుత్వ భూమిని ఆక్రమించడం, ఒకరికి ఇచ్చిన డీ-పట్టాను ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా మరోకారు కొని తమకు కేటాయించిన స్థల విస్తీర్ణం కంటే ఎక్కువగా మరోకరి స్థలాన్ని కబ్జా చేయడం సర్వసా ధారణంగా మారింది. లబ్దిదారులు ఎవరైనా ఇది మా స్థలం, మా దగ్గర పూర్తి ధృవపత్రాలు ఉన్నాయని చెబితే అందంతా మాకు తెలియదు, నీకు దికున్న చోట చెప్పుకో, ఏదైనా ఎక్కువమాట్లాడితే లేపేస్తామని జర్నలిస్టులపై బెదిరుస్తూ దౌర్జన్యానికి దిగుతున్నారు కబ్జాదారులు . వివరాలలోకి వెళితే రాయచోటి పట్టణం, మదనపల్లె రోడ్, ఏజి గార్డెన్ లో 2010లో పాత్రికేయులకు ప్రభుత్వం ఫ్లాట్‌లను మంజూరు చేసింది. అలాగే పేదవారికి కూడా ఇందులోనే ప్లాట్‌లను మంజూరు చేయడం జరిగింది. అన్నమయ్య జిల్లా ఏర్పాటు అయిన తరువాత రాయచోటి పట్టణంలో ప్రభుత్వ భూములపై కబ్జాదారుల కన్ను పడింది. మదనపల్లె రహదారి ప్రక్కనే ఏజి గార్డెన్ భూములు ఉండటంవల్ల ఈ ఫ్లాట్‌లకు విపరీతమ్కెన డిమాండ్ పెరగడంతో నకిలీ డి-పట్టాలతో కబ్జాలు చేసి పలువురు వి.ఆర్.ఓ, సర్వేయర్ ల సహాయంతో ఇష్టమొచ్చినట్లు కబ్జాలు చేసుకుంటూ, అసల్కెన లబ్దిదారులు ఏందయ్యా అని ప్రశ్నిస్తే బెదిరించడం, చంపేస్తామని భౌతిక దాడులకు సైతం దిగుతున్నారు. ఇందులో మన రాయచోటి పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు జ్కెనుల్లా ఆబెద్దీన్ బాషా కు ప్లాట్ నెం 632 గా రెవెన్యూ అధికారులు మంజూరు చేశారు. ఇతని ప్లాట్ ను ఓ వ్యక్తి అతనికి ఎటువంటి హక్కు లేకపోయినా పాత్రికేయుని స్థలంలో చొరబడి, ఇది నాకు సంబంధించిన ప్లాట్, దీనికి సంబంధించిన ధృవపత్రాలను చూపించినా ఇది మా స్థలం, నేను కొన్నాను ఎవరికీ చెప్పుకుంటావో చెప్పుకో, నాకు రెవెన్యూ అధికారులే కట్టుకోమని చెప్పారని బెదిరిస్తున్నారు. ఏద్కెనా మాట్లాడితే లేపేస్తామని బెదిరించి ఎటువంటి అనుమతి లేకున్నా నిర్మాణాలు చేపడుతున్నాడు. సదరు విషయమ్కె చాలాసార్లు కలెక్టర్ కూడా సీరియస్ అయిన విషయం విదితమే. ఈ ఘటనను స్థానిక పై సంబంధిత అధికారుల దృష్టికి పాత్రికేయులు తీసుకెళితే ఆయన సానుకూలంగా స్పందించి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చకారు. సదరు విషయంపై రాయచోటి పాత్రికేయ మిత్రులందరూ బుధవారం స్థానిక తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించి సీనియర్ పాత్రికేయునిపై జరిగిన అన్యాయంపై వెంటనే తగుచర్యలు తీసుకుని, న్యాయం చేయాలని పలు పాత్రికేయులు కోరారు.

# వైద్య సిబ్బందికి రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు సిగ్గుపడాలి




రాయల్ జర్నలిజం ( రాయచోటి ) ఆగస్టు 21 : కలకత్తా ఆర్జీకార్ హాస్పిటల్ వైద్య విద్యార్థినిపై అత్యాచారం హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో వైయస్సార్ సర్కిల్ నందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా వైద్య సిబ్బంది రక్షణకు సమగ్ర చట్టం చేయాలని, అత్యాచార నిందితులను, నిందితులను కాపాడాలనుకే వారికి కఠిన కారాగార శిక్ష విధించాలని, దేశంలో అన్ని స్థాయిల్లో లైంగిక వేధింపులు నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలని నినాదాలు ఇచ్చారు. ఈ ధర్నాని ఉద్దేశిస్తూ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు జిల్లా కార్యదర్శి డి. భాగ్యలక్ష్మి లు మాట్లాడుతూ బెంగాల్ ప్రభుత్వం నిందితులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్న విషయాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నలలో స్పష్టమైందని తెలిపారు. ఆసుపత్రిలో జరుగుతున్న ఘోరాలు బయటికి రాకూడదనే ఉద్దేశపూర్వకంగానే వైద్య విద్యార్థిని హతమార్చడం కోసం అత్యాచారం చేశారని అనుమానం వ్యక్తం చేశారు. ఆసుపత్రి పై ముక దాడిని ప్రోత్సహించిన రాజకీయ నాయకులను, దాడి చేసిన వారిని తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నిర్భయ ఘటన తర్వాత కూడా వేలమంది మహిళలపై అత్యాచారాలు కొనసాగుతున్నాయని, ఈ ఘటనలకు పురుషాధిక్యత కలిగిన భావజాలం కారణంగా నిలుస్తుందని, మహిళలు ఇంటికే పరిమితం అవ్వాలి, ఇలాంటి బట్టలు ఎందుకు వేసుకోవాలి, ఆ టైం కి అక్కడ ఎందుకు ఉండాలి అనే ప్రశ్నలు విధించే వారందరిదీ అత్యాచార నిందితుల మనస్తత్వాలతో సరిపోలుతుందని తెలిపారు. మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బి వి రమణ హమాలీ సంఘం నాయకులు మాధవయ్య లు మాట్లాడుతూ బిల్ కేస్ భాను కేసులో అత్యాచార నిందితులను విడుదల చేసి సన్మానించిన ఘనత బిజెపి నాయకులకే చెందుతుందని, దేశానికి వన్నెతెచ్చిన రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడింది కూడా బిజెపి నాయకులేనని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు ఎన్ని చట్టాలు చేసినా అమలు చేసే రాజకీయ నాయకుల మెదళ్లలో విష పూరిత ఆలోచనలు ఉన్నప్పుడు ఇలాంటి ఘటనలు నిత్యకృత్యంగా మారతాయని, అత్యాచార రహిత భారత దేశాన్ని సాధించాలంటే పురుషాధిక్య మతోన్మాద భవజాలంపై నిత్య పోరాటాలు చేయాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్షులు వి. సిద్దమ్మనాయకులు విజయమ్మ శంకరమ్మసుహాషిణి హాజీరాలతో పాటు వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధికోసం దళితులలో చిచ్చు పెట్టడం తగదు

రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) ఆగస్టు 21 : రామసముద్రం మండలం నందు మలమానాడు మండల మాల మహానాడు అధ్యక్షులు కృష్ణప్ప ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పూలవమాల అర్పించి భారత్ బందుకు శ్రీకారం చుట్టారు. మండల కేంద్రంలో శాంతియుతంగా రామసముద్రం టు పుంగనూరు రహదారిపై ఉదయం 7 గంటల నుంచి శాంతియుతంగా ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. తదుపరి అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించి చేశారు. వద్దురా వద్దురా వర్గీకరణ వద్దురా అంటూ మాలల పంతం మోడీ అంతం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కృష్ణప్ప మాట్లాడుతూ దళితుల ఐక్యతను దెబ్బ తీసేవిధంగా ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగానికి విరుద్ధమని ఇది సుప్రీం ఇచ్చిన తీర్పు కాదని దళితులను విడగొట్టేందుకు, రిజర్వేషన్లు ఎత్తివేసేందుకు కుట్రలు చేస్తూ ఇచ్చిన తీర్పు అని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు గొప్పద, రాజ్యాంగం గొప్పదా అని ప్రశ్నించారు, ఇప్పుడు సుప్రీం కోర్టు ఇచ్చిన వర్గీకరణ పై ఎస్సీ వర్గీకరణ అనేది రాష్ట్రాలకు అధికారం లేదని పార్లమెంట్ 1/3 వంతు ఆమోదం తెలపాలని ఈ విషయం చాలా సంవత్సరాల నుండి ప్రతి ఒక్క జస్టిస్ వారు తెలుపుతూనే ఉన్నారు. అలాగే ప్రభుత్వాలు కూడా తెలిపినాయి ఇప్పుడు వచ్చిన మోడీ ప్రభుత్వం మను వాదంతో రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మనువాదం తేవాలని చూస్తూ ఎస్సీలను విడకుట్టి వర్గీకరణ చేస్తామని తెలుపుతున్నారు 341 ఆర్టికల్ ప్రకారం ఆర్టికల్ 14 ప్రకారం వర్గీకరణ జరగదని తెలిపారు. వర్గీకరణ అనేది పార్లమెంట్ ఆమోదంతో జరుగుతుందని మోడీ చెప్పిందే ఇప్పుడు కోర్టులు కూడా వారి మాట ప్రకారం చేస్తామని అనుకుంటున్నారు. సమాత సైనిక దళ్ వ్యవస్థాపకులు జయరాజు మాట్లాడుతూ వర్గీకరణ అనే విషయం సున్నితమైనదని దేశంలోనే ప్రధమమైనదిని ఇది అన్ని రాష్ట్రాల్లో మాల మహానాడు ఉద్యమాలు రాస్తారోకోలు ప్రారంభిస్తామని మాలలు అందరూ ఒక తాటిపైకి వచ్చి ఈ యొక్క వర్గీకరణను అడ్డుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు నారాయణస్వామి, జై రాజు, శివశంకర్, రాజప్ప, బాలాజీ, మినికి నాగరాజా, మెకానిక్ వెంకటేష్, గుర్రప్ప, శివ, కురజల సత్యనారాయణ, రాజి, రమణప్ప, శేషాద్రి, నరసింహులు, వీరభద్రప్ప, వెంకటరమణ, పవన్, జై రాజు, బాలాజీ, రామాంజులు, చౌడప్ప, మాల మహానాడు కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## పగడ్బందిగా జిల్లాలో బందోబస్తు



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 21 : ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన సందర్భంగా సదరు తీర్పును నిరసిస్తూ కొన్ని దళిత సంఘాలు భారత్ బంద్ కు పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు భారత్ బంద్ సందర్భంగా జిల్లాలో ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ అదికారులు బుదవారం తెల్లవారుజాము నుండి జిల్లా వ్యాప్తంగా పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారు. ప్రధాన ప్రాంతాల్లో, రహదారులపై, బస్టాండ్లు, రైల్వే స్టేషన్ లు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద, ముఖ్యమైన సముదాయాలలో పోలీసులు బందోబస్తు విధులు నిర్వహిస్తున్నారు. ఎవైనా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకున్న తక్షణం స్పందించేందుకు ప్రత్యేక బలగాలను సన్నద్ధంగా ఉంచినారు.

## వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులుగా రవీంద్రుడు



రాయల్ జర్నలిజం ( చెన్నూరు ) ఆగస్టు 21 : వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులుగా పోచమ రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, కమలాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జిగా పోచమరెడ్డి నరేన్ రామాంజులరెడ్డిని వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమించడం పట్ల ఆ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ నియామకాలను పురస్కరించుకొని ఆయన చెన్నూరు పాత రోడ్డు వద్ద బాణాసంచా పేల్చి వైఎస్ఆర్సిపి అభిమానులకు, కార్యకర్తలకు, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఈ నియామకాలతో నూతన ఉత్సాహాన్ని ఇచ్చినట్లు అయిందని ఇది పార్టీ శ్రేణులకు ఒకింత ఉత్సాహం కలిగించే అంశమని ఆయన తెలియజేశారు. కమలాపురం నియోజకవర్గంలో యువ నాయకులు నరేన్ రామాంజుల రెడ్డి నేతృత్వంలో పార్టీ బలోపేత దిశగా సాగుతుందని, వైయస్సార్ సిపి లో ఉన్న ప్రతి నాయకునికి ప్రతి కార్యకర్తకు, ప్రతి అభిమానికి ఆయన భరోసానివ్వడమే కాకుండా, అందరికీ అండదండగా ఉంటూ పార్టీని మరింత ఉత్సాహంగా ముందుకు తీసుకెళ్తారని తెలిపారు. రాబోవు రోజుల్లో పార్టీ బలోపేతం కావడమే కాకుండా, కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు మేలు జరిగే విధంగా యువ నాయకులు నరేన్ రెడ్డి తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఇదే ఉత్సాహంతో పార్టీ శ్రేణులు మరింత ముందుకు వెళ్లడం జరుగుతుందని పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఏపీలో నకిలీ యూనివర్సిటీలపై యూజీసీ ప్రకటన..

(మొదటి పేజీ తరువాయి)

భారతీయ శిక్ష పరిషత్, మహామాయ సాంకేతిక విశ్వవిద్యాలయం నకిలీ విశ్వవిద్యాలయాలుగా ప్రకటించింది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్నేటివ్ మెడిసిన్ కోల్కత్త, పశ్చిమ బెంగాల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్నేటివ్ మెడిసిన్ అండ్ రీసెర్చ్ ఫేక్ యూనివర్సిటీలు అని వెల్లడించింది. కేరళలోని సెయింట్ జాన్స్ విశ్వవిద్యాలయం కేరళ ఇంటర్నేషనల్ ఇస్లామిక్ యూనివర్సిటీ ఆఫ్ ప్రోఫిటిక్ మెడిసిన్, కర్ణాటక రాష్ట్రంలోని కర్ణాటక బడగన్వి సర్కార్ వరల్డ్ ఓపెన్ యూనివర్సిటీ ఎడ్యుకేషన్ సొసైటీ, మహారాష్ట్రలోని మహారాష్ట్ర రాజా అరబిక్ విశ్వవిద్యాలయం, పుదుచ్చేరిలోని శ్రీ బోధి అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ పుదుచ్చేరి నకిలీ యూనివర్సిటీలని, ఈ యూనివర్సిటీలు ఇచ్చే డిగ్రీలు చెల్లుబాటు కావని విద్యార్థుల విద్యా, ఉద్యోగ ప్రయోజనాలను నెరవేర్చవని యుజిసి పేర్కొంది.

## రాజకీయ కక్షలకు కోర్టులను వేదిక చేసుకోవద్దు..

### ఆళ్ల పిటిషన్లను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

(మొదటి పేజీ తరువాయి)

ఓటుకు నోటు కేసులో చంద్రబాబుని నిందితుడిగా చేర్చాలని, ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని కోరుతూ ఆళ్ల రామకృష్ణారెడ్డి పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ అరవింద్ కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఈ కేసులో ఇప్పటికే రెండు ఛార్జిషీట్లు దాఖలయ్యాయని, జోక్యం చేసుకోవడానికి ఎలాంటి అంశాలు లేవని పేర్కొంటూ రెండు పిటిషన్లను తోసిపుచ్చింది. వాదనల సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి కోర్టులను వేదిక చేసుకోవద్దని పిటిషనర్‌ను హెచ్చరించింది. ఆధార రహిత అంశాలను తీసుకొచ్చి కోర్టుతో ఆటలాడుకోవద్దని తీవ్ర వాఖ్యలు చేసింది. పిటిషనర్‌కు రాజకీయాలతో ఉన్న అనుబంధంపై ఆరా తీసింది. పిటిషనర్ 2014 నుంచి ఇటీవల ఎన్నికల వరకు ఎమ్మెల్యేగా ఉన్నారని చంద్రబాబు తరఫు న్యాయవాదులు తెలిపారు. ప్రస్తుతం ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ ప్రతిపక్షంలో ఉందని, పిటిషన్ దాఖలు చేసిన సమయంలో కూడా ప్రతిపక్షంలోనే ఉందని సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా వివరించారు. కావాలంటే మళ్లీ ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని ధర్మాసనం సూచించింది. ఓటుకు నోటు వ్యవహారంపై సుప్రీంకోర్టులో వేరే కేసులు కూడా ఉన్నాయని రామకృష్ణారెడ్డి తరఫు న్యాయవాది జాబితా ఇచ్చారు. ఆ కేసులకు, ఇప్పుడు వాదనలు జరుగుతున్న కేసులకు సంబంధం లేదని లూథ్రా తెలిపారు. కేసుల జాబితా చూశాక.. పిటిషనర్‌పై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో జోక్యం చేసుకోవడానికి ఎలాంటి అంశాలు కనిపించడం లేదని స్పష్టం చేసింది.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

## బోడి పాలెం గ్రామంలో ఎమ్మెల్యే రామాంజనేయులు పర్యటన

రాయల్ జర్నలిజం (కాకుమాను) ఆగస్టు 21 : ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా బోడిపాలెం గ్రామంలో ఎప్పటినుండో ప్రజల నిత్యవసరమైన అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ప్రత్తిపాడు శాసనసభ్యులు, మాజీ కలెక్టర్ బూర్ల రామాంజనేయులు గురువారం ఉదయం 10 గంటలకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రమేష్ బాబు తెలిపారు. త్రాగునీటి అవసరతల కోసం ఈ శంకుస్థాపనకు హాజరు అవ్వనున్నట్లు, జల జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా హాజరై శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

## వలలో 15 కేజీల చాప



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) ఆగస్ట్ 21 : మండలంలోని ఊలపాడు పంచాయతీ లోని ఊలపాడు చెరువులో 15 కేజీల చేప చిక్కింది. బుధవారం వేకువ జామున 1గంటల నుండి భారీ వర్షం పడింది. కురిసిన వర్షానికి చెరువులోనికి కొత్త నీరు రావడం తో గ్రామంలోని యువకులు చేపలు పట్టడానికి చెరువుకు వెళ్లారు. చెరువులో వలవేయగా వలలో ఒక పెద్ద చేపపడ్డది. చేపను తూకం వేయగా 15కేజీల బరువు ఉన్నట్లు వారు తెలిపారు. గతంలో ఎప్పుడూ ఇంత పెద్దచేప పడలేదన్నారు. గ్రామంలోనికి తీసుకురాగా చేపను చూసేందుకు ప్రజలు పోటీ పడ్డారు.

## గ్రామాల సమస్యల పరిష్కారం దిశగా ఎమ్మెల్యే కోనేటి ఆదిములం

### సమస్యపై అధికారులతో సుధీర్ఘ చర్చ

రాయల్ జర్నలిజం ( పిచ్చాటూరు ) ఆగస్టు 21 : పిచ్చాటూరు మండలంలో ఉన్న అన్నిగ్రామాల సమస్యలు పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు. బుధవారం పిచ్చాటూరు మండల కేంద్రంలోని యంపిడిఓ కార్యాలయం లో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిచ్చాటూరు లో పెండింగ్ లో ఉన్న అరనీయర్ ఆధునీకరణ పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా తుడా నిధులతో చేపడుతున్న టూరిజం పనులు త్వరిత గతిన పూర్తి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మండలంలో ఇల్లు లేని పేదలను గుర్తించి వారికి ఇంటి స్థలం కేటాయించాలని తహ సిల్దారు ను ఎమ్మెల్యే కోరారు. అధికారులు గ్రామాలలో పర్యటించి రోడ్లు తాగునీరు, డ్రైనేజ్, వీధిదీపాలు వంటి సమస్యలను గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించడానికి కృషి చేయాలని తెలిపారు. అనంతరం శాఖల వారీగా ప్రగతి నివేదికను అధికారులు సభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధారాణి, తహసీల్దార్ రమేష్ బాబు, జడ్పిటిసి సభ్యులు విష్ణు ప్రియ,వైస్ ఎంపీపీ విజయమ్మ, మండల అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ఎస్సీలను వాటి ఉపకులాలను విభజించి పాలించే ఆలోచన మానుకోవాలి

### గోగులమూడి రాము



రాయల్ జర్నలిజం ( గన్నవరం ) ఆగస్టు 21: కేంద్ర ప్రభుత్వం ఎస్సీలను వాటి ఉప కులాలను విభజించి పాలించే ఆలోచన మానుకోవాలని జై మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు గోగులమూడి.రాము హితవు పలికారు బుధవారం ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా భారత్ బంద్ పిలుపు మేరకు జై.మాల మహానాడు ఆధ్వర్యంలో కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలో బంద్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా జై మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గోగులమూడి రాము మాట్లాడుతూ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మొదటగా ఎస్సీ వర్గీకరణ చెల్లదని తీర్పునిచ్చి తర్వాత 341 ఆర్టికల్ ప్రకారం పార్లమెంటులో బిల్లు పెట్టకుండా సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకోవడం సరైనది కాదని అన్నారు ఇది రాజ్యాంగానికి విరుద్ధమన్నారు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో ఎస్సీలు విడిపోవాలని రాయలేదన్నారు రిజర్వేషన్ల కోసం మన హక్కుల కోసం పోరాడాలని అన్నారు ఎస్సీ వర్గీకరణ వల్ల మాలలకు చాలా అన్యాయం జరుగుతుంది అన్నారు. మాల మాదిగలు అన్నదమ్ముల అనుబంధలతో ఉండేవాళ్లని కేంద్ర, రాష్ట్ర రాజకీయ నాయకులు స్వార్థం కోసం మాల మాదిగలను విడదీసి పాలించే ఆలోచన మార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జై మాలమహానాడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ సభలో నిర్వహణ : ఏపీవో గౌరీ శంకర్



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) ఆగస్టు 21 : అన్ని పంచాయతీలలో 23న గ్రామసభలు నిర్వహించాలని ఏపీఓ గౌరీశంకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథక సంచాలకులు ఆదేశాల మేరకు మండలంలో 23వ తేదీన 19 గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ కార్యదర్శులు మూడు రోజుల ముందుగా బహిరంగ దండోరా వేయించాలన్నారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొనే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ సభ నోటీసులను గ్రామపంచాతీ నోటీసు బోర్డు, రెండు ముఖ్య ప్రదేశాల్లో అతికించవలయును. గ్రామ సభ నిర్వహణ కొరకు మినిట్స్ రిజిష్టరు. అజెండా రిజిష్టరు, హాజరు రిజిష్టరును తప్పకుండా సంభదిత గ్రామ కార్యదర్శి ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ సభ ప్రారంభములో ఉపాధి హామీ పథకంలో గతంలో చేసిన అభివృద్ధి పనులను, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు చదివి వినిపించాలన్నారు. ఇక ముందు చేపట్టబోయే పనులను గ్రామ సభ మినిట్స్ నందు నమోదు చేయవలయును. గ్రామసభ నిర్వహణ యొక్క ఫోటోలను మరియు వీడియోలను బ్లూ ఫ్రాగ్ ఆప్ లో అప్లోడ్ చేయాలన్నారు. గ్రామసభ కు మండల స్థాయిలో సంభంధిత పర్యవేక్షణ అధికారి, అన్నీ శాఖల అధికారులు పాల్గొనుటకు గ్రామ కార్యదర్శి చర్యలు తీసుకొనవలయును. షెడ్యూలు మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శులు తగు చర్యలు తీసుకోవాలన్నారు.

## మైనారిటీ సోదరుల సమస్యలను పరిష్కరించాలి



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) ఆగస్టు 21 : మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫరూక్ షుబ్లీ సూచనల మేరకు రాయచోటి అర్బన్ సిఐ, రూరల్ సిఐలుగా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్, వర ప్రసాద్ లను మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐలను సమితి సభ్యులు దుశ్శాలువతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు ముస్లిం మైనారిటీలు ఎదుర్కొంటున్న సమస్యలు, ముస్లిం యువత సన్మార్గంలో నడిచేందుకు చేపట్టవలసిన చర్యలపై చర్చించడం జరిగింది. ఇందుకు సిఐలు పారదర్శకంగా స్పందించి రాయచోటిలో ఎక్కువ శాతం ఉన్న ముస్లిం మైనారిటీలకు మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, అలాగే మైనారిటీల అభ్యున్నతి కోసం ప్రస్తుత సమాజంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి పాత్ర ఎంతో ఉందని సమితి సభ్యులను అభినందించారు. పట్టణంలో మైనారిటీల ఎటువంటి సమస్యలు ఉన్నా పోలీస్ శాఖ దృష్టికి తీసుకురావాలని, అందుకు పోలీస్ శాఖ సహకారం ఉంటుందని సిఐలు తెలిపారు. స్నేహ పూరిత వాతావరణం కోసం సమితి సభ్యుల సహకారం అవసరమని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి రాష్ట్ర మీడియా సమన్వయకర్త అన్వర్, సిద్దిఖ్, యహియా, ఇర్షాద్ ఖాన్, అబ్దుల్ రహీమ్, మహబూబ్ బాష, గోరి హబీబ్, ఆసిఫ్, నిజాం, జాకీర్ లు పాల్గొన్నారు

## రాజాం పట్టణంలో విజయవంతమైన భారత్ బంద్



రాయల్ జర్నలిజం ( రాజాం ) ఆగస్టు 21 : ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ అంశంపై సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పుకు నిరసనగా అలాగే మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసీలపై జరిగిన ధమనకాండకు , అలాగే కలకత్తా పట్టణంలో డ్యూటీ డాక్టర్ పై జరిగిన పాసవిక చర్య వీటన్నింటికీ వ్యతిరేకంగా బుధవారం దేశవ్యాప్త బంద్ కి వివిధ దళిత, బహుజన ,అంబేద్కర్ వాదులు, రాజకీయ పార్టీలు పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగానే రాజం పట్టణంలో భారీ ఎత్తున ప్రజానీకం హాజరై భారత్ బంద్ ని సంపూర్ణంగా పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగానికి వ్యతిరేకమని, ఇది రాజకీయ కుట్రతో కూడుకున్న తీర్పునీ , దళిత బహుజనుల రాజకీయ పురోగమనాన్ని అడ్డుకునే నిమిత్తం అగ్రవర్ణ రాజకీయ పార్టీలు ఈ కుట్రకి పూనుకున్నాయని కనుక ఈ దేశంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ పేద వర్గాల వాళ్ళందరూ ఈ అంశాన్ని గ్రహించి ,ఈ తీర్పుని పునః సమీక్షించమని డిమాండ్ చేయాలని, అలాగే అణగారిన వర్గాల మీద జరుగుతున్న కుట్రను వ్యతిరేకించాలని పేర్కొనడం జరిగింది . ఈ బందులో రాజం పట్టణంలో ఉన్న అన్ని విద్యాసంస్థలు, ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలు దుకాణాలు మొదలగువాటన్నింటినీ స్తంభింప చేయడం జరిగింది. ఈ బందుకు సహకరించిన ప్రజానీకం అందరికీ కూడా పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాం. ఈ కార్యక్రమంలో జరజాన నీలయ్య ,బొత్స జానకిరామ్, పాండ్రంకి శ్రీనివాసరావు దేబారికి రామప్పడు, అల్లిన తవిటి రావు, వడ్డి పాపారావు, గూనాన సింహాచలం రేయి రామకృష్ణ మొదలగు నాయకులతోపాటు ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగస్తులు, రాజాం పట్టణం, వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## జనసేన పార్టీ నాయకులు సూద సాంబశివరావు ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



రాయల్ జర్నలిజం ( క్రోసూరు ) ఆగస్టు 21 : ఇటీవల క్రోసూరు మండలం హోసనాబాద్ గ్రామంలో, ఒకే కుటుంబానికి చెందిన 14 మంది రోడ్డు యాక్సిడెంట్ జర్గా, ఆ బాధిత కుటుంబాలకు జనసేన పెద్దకూరపాడు నియోజకవర్గ నాయకులు సూద సాంబశివరావు వారి కుటుంబాన్ని పరామర్శించి 50 వేల రూపాయల చెక్కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు. గాదె వెంకటేశ్వర్లు చేతుల మీదగా ఆ కుటుంబానికి, చెక్కు పంపిణీ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ భారత దేశం విలువలు తో కూడిన కుటుంబ వ్యవస్థ ను కలిగిన దేశంగా ప్రపంచం లోనే ముందుఉంది అలాంటి దేశం లో ఈలాంటి సంఘటనలు జరగటం కుటుంబ వ్యవస్థ పూర్తిగా విలువలకు తిలోదకాలు ఇచ్చే స్థితి లోనికి వెళ్తుంది అని దేశం లోనే ప్రతి ఒక్క కుటుంబం కుల మత లు కి అతీతంగా కుటుంబం లోని మగ బిడ్డలకు విలువలు నేర్పే దిశగా ముందుకు రావాలి అని ఆకాంక్షించారు. మహిళా అధ్యక్షురాలు జాహ్నవి మాట్లాడుతూ ప్రభుత్వము పాఠ్య పుస్తకాలు స్థాయి లోనే ఆడపిల్లలకు గౌరవం ఇవ్వాలి అనే దిశగా ప్రభుత్వము ను కోరారు. బేటీ పడావో భేటీ బచావో నినాదమే కాకుండా ఉద్యోగాలు చేస్తున్న ప్రాంతలో మహిళలు కు రక్షణ కల్పించాలని కోరారు. ఈలాంటి సంగటనలు జరగటం దేశ సమగ్రత కు దేశ మాత మీద జరిగిన సంఘటనగా అభివర్ణిస్తూ ఇలాంటి సంఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వంలు, కేంద్ర ప్రభుత్వాలు తక్షణమే బాధ్యులు అయిన నిందితులు మిద ఈలాంటి చర్యలు కు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హృదయ పూర్వక సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, మండల పార్టీ నాయకులు, ఎర్రం శెట్టి రామకృష్ణ, ఐదు మండలాల కన్వీనర్లు, ప్రోగ్రాం కమిటీ నెంబర్, శాఖమూరి శ్రీనివాసరావు, బి సురేష్, తదితర నాయకులు హాజరైనారు.

## మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనంతవరం విద్యార్థికి లాప్ టాప్ అందజేత



రాయల్ జర్నలిజం ( క్రోసూరు ) ఆగస్టు 20 : పెదకూరపాడు మండల పరిధిలోని హుస్సేనగరం గ్రామంలో మంగళవారం మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాగులూరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎన్ఆర్ మాగులూరి భాను ప్రకాష్ తనయులు మాగులూరి అర్జున్, మాగులూరి చేతుల మీదగా క్రోసూరు మండలం అనంతవరం గ్రామానికి చెందిన పోలం ఎదనందు అనే ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరం కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థికి లాప్టాప్ అందించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ మాగులూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాల్లోని పేద విద్యార్థులకు లాప్టాప్ అందిస్తూ వారి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు భాను ప్రకాష్ సేవలు ఎంతో ముదావహమని కొనియాడారు. బాను ప్రకాష్ ఇలాంటి కార్యక్రమాలు ద్వారా చాలా మంది పేదలు లబ్ది పొందారని అన్నారు. లాక్ డౌన్ సమయంలో నియోజకవర్గం మొత్తం ప్రతి గ్రామంలో కూరగాయలు, గుడ్లు, ఉల్లిగడ్డలు, ఇంకా నిత్యావసర వస్తువులను అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు కృష్ణారావు, కుంచనపల్లి కిరణ్ కొండవీటి ప్రసాద్ హర్ష గిరీష్ మరియు గ్రామ పెద్దలు తోక వెంకట్రావు , వీరాంజనేయులు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

### జన్మభూమి పునః ప్రారంభం అభినందనీయం – ఎన్ఆర్ఐ భాను

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పునః ప్రారంభిస్తున్న జన్మభూమి కార్యక్రమాన్ని స్వాగతిస్తున్నట్లు ఎన్నారై టిడిపి సమన్వయకర్త ఆంధ్రప్రదేశ్లోని ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ మాగులూరి ఫౌండేషన్ అధినేత పెదకూరపాడు నియోజకవర్గం పెదకూరపాడు మండలానికి చెందిన మాగులూరి భాను ప్రకాష్ బుధవారం అన్నారు. బాల్యంలో గ్రామాల నుండి మొదలై.. ఈనాడు ప్రపంచ నలుమూలలా ఉన్న తెలుగు వారు తిరిగి తమ తమ ప్రాంతాల గురించి ఆలోచిస్తూ.. గ్రామీణాభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రగతి కోసం, యువత భవిత కోసం పాలు పంచుకొని, ముందుకు సాగాలని పిలుపునిచ్చే స్ఫూర్తిదాయ కార్యక్రమం జన్మభూమి అని తెలిపారు చంద్రబాబు నిర్ణయాన్ని సర్వదా స్వాగతిస్తున్నామని అమెరికాలో కూడా పదే పదే మీటింగ్ లో తెలుగువారికి జన్మభూమి గురించి అభ్యర్థిస్తున్నామనిఎల్లప్పుడూ మాగులూరి ఫౌండేషన్ వేదికగా సంవత్సరాల తరబడి ఆచరిస్తున్నామన్నారు చివరిగా జై జన్మభూమి.. అంటూ ఎన్నారై భాను ప్రకాష్ యూఎస్ఏ అని తెలిపారు.

## దివ్యాంగ విద్యార్థులు తమ విద్యా ప్రమాణాలను మెరుగు పరచుకోవాలి

### గుమ్మా రాజయ్య



రాయల్ జర్నలిజం ( యర్రగొండపాలెం ) ఆగష్టు 21 : పట్టణంలోని ఆర్చి బజారు లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏడవ తరగతి చదువుతున్న దివ్యాంగ విద్యార్థిని బాణావత్ అంజలి బాయి కి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.పిచ్చిరావు, స్పెషల్ ఎడ్యుకేటర్ సాధిక్ , వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య చేతుల మీదుగా బుధవారం విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న బ్యాగ్, దుస్తులు, పాఠ్య పుస్తకాలను సద్వినియోగం చేసుకొని తమ విద్యా ప్రమాణాలను మెరుగు పరచుకోవాలని తెలిపారు. విద్యార్థుల కు అన్నీ విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న ఉపాధ్యాయలకు సిబ్బంది కి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా టంగుటూరులో బంద్



రాయల్ జర్నలిజం ( టంగుటూరు ) ఆగస్టు 21 : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా రిజర్వేషన్ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, మాల యువకుల ఆధ్వర్యంలో బుధవారం టంగుటూరు లోబంద్ నిర్వహించారు.టంగుటూరు చుట్టుపక్క గ్రామాల మాల యువకులు ర్యాలీ, బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాలను సినిమా హాల్లో, బ్యాంకులు, వాణిజ్య సముదాయాలను మూయించి బంద్ చేశారు. అదేవిధంగా బస్టాండ్ లోని బొమ్మలు సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాల యువకులు మాట్లాడుతూ చట్టబద్ధంగాని వర్గీకరణను రాష్ట్రాలు చేసుకోవచ్చని చెప్పటం సిగ్గుచేటని, రిజర్వేషన్ లను ఏర్పరిచింది అస్పృశ్యత, ఆధారంగా వాళ్ళ యొక్క జీవన ప్రమాణాలు పెంచడానికి కానీ ,ఓటు బ్యాంకు రాజకీయాల కోసం దళితులను విడదీసి పైశాచికమైన ఆనందం పొందుతున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు, అదేవిధంగా వర్గీకరణ తీర్పు ఇచ్చినటువంటి సుప్రీంకోర్టు తమ యొక్క తీర్పుని తిరిగి వెనక్కి తీసుకోవాలని ఈరోజు దేశవ్యాప్తంగా దళితుల యొక్క వ్యతిరేకతను చూడాల్సి వచ్చిందన్నారు. శాస్త్రీయ భద్రత లేకుండా ఓటు బ్యాంకు రాజకీయాలకు దళితుల మధ్య తగాదాలు పెట్టి తమాషాలు చూస్తా ఉంటే నేటి మాలలు, అంబేద్కర్ వారసులు చూస్తూ ఊరుకోరని తిరిగి తమకు పోరాటం ద్వారానే పొందుతారని వారు అన్నారు. ఎస్సీ ఎస్టీలకు క్రిమిలేయర్ ప్రవేశ పెట్టడం సిగ్గుచేటని, దళితులను విద్యకి ,ఉద్యోగాలకు భవిష్యత్తులో రిజర్వేషన్ తీసేసినటువంటి కుట్రలో భాగంగానే క్రీమ్ లేయర్ పేరుతో నాటకాలు ఆడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తుల్లిబిల్లి అశోక్ బాబు, తుల్లిబిల్లి క్రాంతి, కసుకుర్తి.రాజు, దుగ్గిరాల.పేర్రాజు, బొడ్డు.రవీంద్ర బొడ్డు. సతీష్, కసుకుర్తి పున్నారావు, గడతోటి.బ్రహ్మయ్య, పంతగాని. శ్రీను, సుదర్శన్, బాలకృష్ణ, పర్రే. శ్రీను, కందిపాటి కృష్ణగౌతమ్, మిర్యాల. ప్రదీప్, మిర్యాల.కుమార్, బొడ్డు. వేణు, కందిపాటి.కృష్ణ, నాగరాజు,దేవ, బొడ్డు . శ్రీను,యరమాల . నిరంజన్, అంబేద్కర్ నగర్ ,బుచ్చి రాజుపాలెం, కాకుటూరివారిపాలెం, జరుగుమల్లి టంగుటూరు చుట్టు పక్కల గ్రామాల మాల యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరగంట పాటు వాహనాలు రోడ్డుపై నిలిచిపోయాయి.

# అంతా అవసరార్థమే.. సిబిఐ విచారణను బాబే లేపేసాడు.. ఇప్పుడు బాబే పెట్టించాడు!

అమరావతి :ఏపీలో కీలక పరిణామం. రాష్ట్రంలో సీబీఐ ఎంట్రీకి చంద్రబాబు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో సీబీఐ విచారణకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.కేంద్ర సంస్థలు, ఉద్యోగులు, ప్రైవేటు సంస్థలపై రాష్ట్ర అనుమతి లేకుండా విచారణ చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో విచారణ చేపట్టే ముందు అనుమతి తప్పనిసరి అంటూ నిబంధన పెట్టింది.ఈ ఉత్తర్వులు జూలై 1 నుంచి అమల్లోకి వచ్చినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. 2014లో చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. 2018లో ఎన్డీఏ నుంచి బయటకు వచ్చారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం నుంచి సిబిఐ ద్వారా తనకు ఇబ్బందులు ఎదురవుతాయని భావించారు. అందుకే రాష్ట్రంలో సీబీఐ ఎంట్రీ లేకుండా చేశారు. ఎందుకుగాను ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. అంతకుముందు పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సైతం ఆ రాష్ట్రంలో సిబిఐ ఎంట్రీ లేకుండా చేశారు. ఈ క్రమంలోనే ఎన్డీఏను విభేదించడంతో కేంద్రం నుంచి కేసుల రూపంలో వేధింపులు ఉంటాయని చంద్రబాబు భావించారు. అందుకే అప్పట్లో రాష్ట్రంలో సీబీఐ విచారణను నిరాకరించారు. ఇప్పుడు అదే చంద్రబాబు సర్కార్ సిబిఐ అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం విశేషం. మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ తాజా నిర్ణయంతో వైసీపీ శ్రేణుల్లో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది. ఇది జగన్ కోసం తీసుకున్న నిర్ణయం గా వారు భావిస్తున్నారు.

**రాజకీయ ప్రత్యర్థులపై :** రాజకీయ ప్రత్యర్థులపై కేంద్రం సిబిఐతో పాటు ఈడీని ప్రయోగిస్తుందన్న విమర్శలు ఉన్నాయి. అందుకు తగ్గట్టుగానే చాలా రాష్ట్రాల్లో వివిధ రాజకీయ పార్టీల అధినేతలపై కేసులు కొనసాగాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఢిల్లీ డిప్యూటీ సీఎం అరెస్టు చేశారు. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కవితను సైతం అదుపులోకి తీసుకున్నారు. ఇలా చూసుకుంటూ పోతే ప్రతి రాష్ట్రంలో రాజకీయ ప్రత్యర్థులను సిబిఐ వెంటాడింది. అందుకే చాలా రాష్ట్రాలు సిబిఐ విచారణను నిషేధించాయి. ఆ జాబితాలో ఏపీ ఉండేది. దాని నుంచి చంద్రబాబు సర్కార్ ఇప్పుడు తప్పించింది.

**జగన్ ను ఇరుకున పెట్టేందుకే :** జగన్ ను ఇరుకున పెట్టేందుకే చంద్రబాబు సర్కార్ ఈ నిర్ణయం తీసుకుందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. జగన్ పై అక్రమాస్తుల కేసులు ఉన్న సంగతి తెలిసిందే. ఆ కేసుల్లో గత పదేళ్లుగా ఆయన బెయిల్ పై ఉన్నారు. ఇప్పుడిప్పుడే ఆ కేసులు విచారణకు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే సిబిఐకి అనుమతిస్తూ చంద్రబాబు సర్కార్ నిర్ణయం తీసుకోవడం విశేషం. ఇది జగన్ కోసం తీసుకున్న నిర్ణయం గా వైసీపీ శ్రేణులు అనుమానిస్తున్నాయి.

**వరుస దర్యాప్తులు :** ఇప్పటికే రాష్ట్రంలో వైసిపి నేతలపై సిఐడి విచారణలు కొనసాగుతున్నాయి. గతంలో ఇదే సీఐడీని జగన్ ప్రయోగించారు. చంద్రబాబుపై కేసులు నమోదు చేయగలిగారు. దాదాపు 52 రోజులు పాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉంచగలిగారు. అయితే జగన్ పై ఇప్పటికే సిబిఐ కేసులు పెండింగ్లో ఉన్నందున.. మరింత మార్గం సుగమం చేసేందుకు చంద్రబాబు సీబీఐపై నిషేధాన్ని ఎత్తివేశారు. పాత కేసులను తిరగదొడి జగన్ ను ఇబ్బంది పెట్టాలన్న లక్ష్యంతో చంద్రబాబు ముందుకు సాగుతున్నారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. మొత్తానికైతే ఈ కేంద్ర దర్యాప్తు సంస్థ విచారణను వద్దనుకున్నారో.. దానికి చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం మాత్రం విశేషం.

# "డొక్కా సీతమ్మ" కోసం జగనన్న గోరుముద్దకు ఎసరు పెట్టిన పవన్ ?



అమరావతి : కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఐదు సంవత్సరాల పాటు చంద్రబాబు అధికారంలో ఉండి అమరావతిని ప్రకటిస్తే.. జగన్ వచ్చిన తర్వాత మూడు రాజధానులు అంటూ రచ్చ చేశారు. ఇంకా ఇప్పుడు మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత... జగన్ చేపట్టిన పథకాల పేర్లను మార్చుతూ ముందుకు వెళ్తున్నారు. ఇప్పటికే జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన చాలా పథకాల పేర్లను... చంద్రబాబు కూటమి సర్కారు మార్చేసింది.అందులో జగనన్న గోరుముద్ద ఒకటి. వాస్తవంగా చెప్పాలంటే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు... అనేక సంక్షేమ పథకాలను జగన్మోహన్ రెడ్డి అమలు చేశారు. అయితే ఆ పథకాలకు జగన్ అనే పేరు వచ్చేలా ఆయన పెట్టుకున్నారు. ఇదే అంశం తెలుగుదేశం నేతలకు నచ్చడం లేదు. అందుకే లేటెస్టా జగనన్న గోరుముద్ద పథకానికి.. పేరు మార్చేశారు.పేద విద్యార్థుల కోసం.. జగనన్న బోరు ముద్ద పథకం తీసుకువచ్చారు. అయితే ఈ పథకానికి డొక్కా సీతమ్మ మధ్యాహ్న ఒడి భోజన%శీ% అని పేరు మార్చి అమలు చేస్తోంది చంద్రబాబు ప్రభుత్వం. 2020 సంవత్సరంలో ఈ స్కీమ్ ను జగన్ ప్రారంభించగా... దీనికి పేరు మార్చి టీడీపీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది. రోజుకో మెనూతో... స్కూల్ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడమే ఈ స్కీం ముఖ్య ఉద్దేశం.పేరు ఏదైనా... ఏపీలోని విద్యార్థులకు మాత్రం పౌష్టిక ఆహ్వానం అందించడమే లక్ష్యంగా... చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు. అటు.. ప్రతి పథకానికి జగన్ అనే పేరు వాడటం కంటే.. ఇతర పేర్లు వాడుంటే బెటర్ అని కూడా జగన్ మోహన్ కి సూచిస్తున్నారు కొంతమంది రాజకీయ విశ్లేషకులు. అయితే.. అన్న క్యాంటీన్లకు డొక్కా సీతమ్మ పేరు పెట్టాలని పవన్ కళ్యాణ్ భావించారు. కానీ చంద్రబాబు అలా చేయలేదు. జగనన్న గోరుముద్దకు డొక్కా సీతమ్మ పేరు పెట్టి... పవన్ కళ్యాణ్ ను కూల్ చేశారు.

# అబుదాబి నుండి భారత నగరాలకు 3 కొత్త డైరెక్ట్ ఫ్లైట్స్..!



యూఏఈ: ఇప్పుడు అబుదాబి నుండి నేరుగా మూడు భారతీయ నగరాలైన మంగళూరు, తిరుచిరాపల్లి , కోయంబత్తూర్ లకు వెళ్ళవచ్చు. ఈ మేరకు యూఏఈ క్యాపిటల్ ఎయిర్‌పోర్ట్ అథారిటీ ప్రకటించింది.జాయెద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుండి అదనపు డైరెక్ట్ విమానాలను బడ్జెట్ క్యారియర్ ఇండిగో నిర్వహిస్తుందని, ఇది ఇప్పుడు ఎమిరేట్ నుండి భారతీయ నగరాలకు 13 మార్గాలను నడుపుతుందని అబుదాబి ఎయిర్‌పోర్ట్స్ తెలిపింది. వ్యాపారాల కోసం కొత్త మార్గాలను తెరవడం, ఇండిగోతో మా విజయవంతమైన భాగస్వామ్యాన్ని నిర్మించడం అని ఏవియేషన్ డెవలప్‌మెంట్ వైస్ ప్రెసిడెంట్ నథాలీ జోంగ్మా అన్నారు. అబుదాబి ఎయిర్‌పోర్ట్స్ ఈ సంవత్సరం మొదటి ఆరు నెలల్లో ప్రయాణీకుల సంఖ్యలో 33.5 శాతం పెరుగుదల నమోదైంది. ఇండిగోలో విమానాశ్రయ కార్యకలాపాలు, కస్టమర్ సేవలకు ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సంజీవ్ రాందాస్ మాట్లాడుతూ..జాయెద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో తమ ప్రపంచ స్థాయిని మరింత పెంచడానికి, మెరుగైన కనెక్టివిటీకి తలుపులు తెరిచేందుకు, తమ వినియోగదారులకు మరిన్ని ప్రయాణ ఎంపికలను అందించడానికి తాము ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు.

# బొత్సకు క్యాబినెట్ హోదా..?



అమరావతి : తెలుగు రాష్ట్రాల్లో మోస్ట్ సీనియర్ లీడర్ బొత్స సత్యనారాయణ. హేమా హేమీలను దాటుకొని ఈ స్థాయికి వచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలోనే ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవిని అలంకరించారు.ఒకానొక దశలో ఆయన పేరును ముఖ్యమంత్రి పదవికి పరిశీలించారు. అయితే అనూహ్యంగా ఆ పదవి రాయలసీమకు చెందిన కిరణ్ కుమార్ రెడ్డి దక్కించుకున్నారు. ఎక్కడో విజయనగరంలో కోపరేటివ్ సొసైటీ చైర్మన్ గా ప్రస్తానాన్ని ప్రారంభించి.. అనతి కాలంలోనే ఎదిగారు బొత్స. 1999లో బొబ్బిలి ఎంపీగా ఎన్నికయ్యారు. 2004, 2009 ఎన్నికల్లో చీపురుపల్లి నుంచి గెలిచారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి, కొనిజేటి రోశయ్య, నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి క్యాబినెట్లలో కీలక మంత్రిత్వ శాఖలను దక్కించుకున్నారు. కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే.. ఉమ్మడి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బొత్స వ్యవహరించారు. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగానే పోటీ చేసి చీపురుపల్లి నియోజకవర్గంలో రెండో స్థానంలో నిలిచారు. దీంతో జగన్ ప్రత్యేకంగా బొత్సను పిలిపించుకున్నారు. అప్పటివరకు సీనియర్లుగా ఉన్న వారిని పక్కకు తప్పించి ఉత్తరాంధ్ర పార్టీ బాధ్యతలను అప్పగించారు. 2019 ఎన్నికల్లో ఉత్తరాంధ్రలో పార్టీ గెలుపులో బొత్స కీలక భాగస్వామ్యం అయ్యారు. కానీ అధికారంలోకి వచ్చిన తరువాత విజయసాయిరెడ్డి,వై వి సుబ్బారెడ్డిపాత్ర పెరిగింది. బొత్స సత్యనారాయణ లాంటి వారి సేవలను జగన్ వినియోగించుకోలేదు. అందుకే ఉత్తరాంధ్రలో పార్టీ తుడుచుపెట్టుకుపోయింది. అది గుర్తించిన జగన్ దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది.

**ఎమ్మెల్సీగా ఎన్నిక**

తాజాగా బొత్స విశాఖ శాసనమండలి ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విశాఖ జిల్లాలో స్థానిక సంస్థల్లో వైసీపీకి స్పష్టమైన బలం ఉంది. ఇప్పటికే ఏకపక్ష విజయంతో టీడీపీ కూటమి దూకుడుగా ఉంది. అయితే మెజారిటీ ఉన్న ఎమ్మెల్సీ పై పోటీకి టిడిపి కూటమి ఆసక్తి చూపలేదు. భారీ విజయం దక్కించుకున్న వేళ.. ఒక ఎమ్మెల్సీ పదవి కోసం పాకులాడడం అంత మంచిది కాదని హుందాగా పోటీ చేయలేదు చంద్రబాబు. దీంతో ఎమ్మెల్సీగా బొత్స ఎన్నికయ్యారు. పెద్దల సభలో అడుగుపెట్టనున్నారు.

**వైసిపికి ఇబ్బందికరమే**

అయితే బొత్స రాకటిడిపి కూటమి కంటే వైసీపీకి ఇబ్బందికర పరిస్థితులు తెచ్చే అవకాశం ఉంది. బొత్స రాష్ట్ర స్థాయి నాయకుడు. తప్పకుండా శాసనమండలిలో వైసీపీ పక్ష నేత పదవి అడుగుతారు.ప్రస్తుతం శాసనమండలిలో వైసీపీకి భారీ ఆధిక్యత ఉంది. 39 మంది ఎమ్మెల్సీలు ఉన్నారు. శాసనసభ పక్ష నేత అంటే క్యాబినెట్ హోదా తో సమానం. శాసనసభలో వైసిపికి ప్రతిపక్ష హోదా దక్కలేదు. జగన్ ప్రతిపక్ష నేత హోదాకు డిమాండ్ చేసిన స్పీకర్ లెక్క చేయలేదు. భవిష్యత్తులో సైతం ఇచ్చే ఛాన్స్ కనిపించడం లేదు.

**లేళ్ల అప్పిరెడ్డిని తప్పిస్తారా**

శాసనమండలిలో వైసిపి పక్ష నేతగా లేళ్ల అప్పిరెడ్డిని జగన్ నియమించారు. అయితే ఆయనపై రౌడీ ముద్ర ఉంది. గుంటూరులో రౌడీయిజం చెలాయించారని కేసులు కూడా ఉన్నాయి. అటువంటి వ్యక్తి కింద బొత్స పనిచేసే చాన్స్ లేదు. కచ్చితంగా శాసనమండలి పక్ష నేతగా పదవి కావాలని పట్టుబడతారు. అయితే జగన్ ఆ పదవి ఇస్తానని చెప్పి బొత్సను పోటీలో పెట్టారు. కచ్చితంగా ఆ పదవి కేటాయించాల్సి ఉంటుంది.

# ఏపీ మహిళలకు గుడ్ న్యూస్.. రూ. 4 లక్షల వరకు సాయం..



అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డానికి సంక్షేమ పథకాల అమలులో స్పీడ్ పెంచింది. ఇక్కడ కొత్త ప్రభుత్వం ఏర్పడిన కొద్దికాలంలోనే పింఛన్లను రూ.4 వేలు అందించి వృద్ధుల మన్ననలు పొందారు. ఆ తరువాత వివిధ వర్గాలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోంది. తాజాగా మహిళల కోసం ఓ బృహత్తర అవకాశాన్ని కల్పించారు. వ్యవసాయం చేయాలని ఆసక్తి ఉన్న మహిళల కోసం రూ. 6 లక్షల వరకు లోన్లు ఇవ్వనున్నారు. అయితే ఈ లోన్ తో ఓ పరికరం కొనుగోలు చేయాల్సి ఉంటుంది. వాటి ద్వారా వ్యవసాయం చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ పరికరం కొనుగోలు చేయడానికి కేంద్రం కూడా సాయం చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని నిధులు కల్పించి లోన్ సౌకర్యం కల్పిస్తుంది. ఆ వివరాల్లోకి వెళితే.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 'రాష్ట్రీయ వికాస యోజన , సబ్ మిషన్ అగ్రికల్చర్ మెకానిజమ్ అనే పథకాలను ప్రవేశపెట్టింది. వ్యవసాయాన్ని సులభతరం చేసేందుకు వీలుగా యంత్రాల కొనుగోలు చేస్తే వాటికి ఈ పథకం ద్వారా సబ్సిడీ ఇస్తుంది. అయితే ఈ పథకం అమలు కావాలంటే రాష్ట్ర ప్రభుత్వం సహకారం ఉండాలి. ప్రస్తుతం కేంద్రంలోని ఎన్డీయేకు ఏపీ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ఉంది. దీంతో కేంద్రానికి చెందిన ఈ పథకాన్ని వినియోగించుకోవాలని చూస్తోంది.రాష్ట్రీయ వికాస యోజన ద్వారా వ్యవసాయానికి సంబంధించిన డ్రోన్లను కొనుగోలు చేసుకోవచ్చు. ఒక్కో డ్రోన్ ధర రూ.10 లక్షలు ఉంటుంది. ఇందులో రూ.4 లక్షల వరకు కేంద్రం సబ్సిడీ ఇస్తుంది. మిగతా రూ.6 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అంత ఖజానా లేనందున ఈ రూ.6 లక్షల కోసం రుణ సౌకర్యాన్ని కల్పిస్తోంది. అయితే ఇందులో రూ. 1 లక్షను రాష్ట్ర ప్రభుత్వం Self Help Group కింద అందిస్తుంది. ఇక లోన్ తీసుకున్న తరువాత డీసీసీబీల ద్వారా డ్రోన్లను అందిస్తారు. ఈ డ్రోన్ ను మహిళలకు మాత్రమే అవకాశం కల్పించారు.ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. వ్యవసాయంలోనూ వారిదే కీలక పాత్ర ఉంది. అయితే పంటలకు పిచి కారి చేసే సమయంలో మగవాళ్లతోనే సాధ్యమవుతుంది. అయితే మాన్యువల్ గా పిచ్ కారి చేయడం వల్ల అనేక అనారోగ్యాల బారిన పడుతున్నారు. అంతేకాకుండా ఎక్కువ సమయం పడుతుంది. ఒక్కో డ్రోన్ ద్వారా 10 లీటర్ల పురుగుల మందుతో ఎకరం పంట మొత్తం పిచికారీ చేయగలదు. మాన్యువల్ గా చేస్తే 200 లీటర్ల అవసరం పడుతుంది. పైగా ఒక్కో ఎకరం 6 నిమిషాల్లో పూర్తవుతుంది.మహిళలు ఈ రంగంలో రాణించేందుకు ఏపీ ప్రభుత్వం ఈ అవకాశాన్ని కల్పించింది. అయితే ఈ పథకాన్ని 2022లోనే వైసీపీ అందుబాటలోకి తీసుకొచ్చింది. కానీ అమలు చేయలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం దీని అమలుకు కసరత్తు ప్రారంభించింది. డ్రోన్లను మహిళలకు పంపిణీ చేసిన తరువాత వారికి ట్రైనింగ్ ఇస్తారు. ఆ తరువాత వారు నేరుగా వారు ఉపయోగించుకోవచ్చు.

# జకీర్ నాయక్ అప్పగింతపై మలేసియా సానుకూల సంకేతాలు



దిల్లీ: పరారీలో ఉన్న వివాదాస్పద మత బోధకుడు జకీర్ నాయక్ అప్పగింతపై మలేసియా నుంచి సానుకూల సంకేతాలు వెలువడ్డాయి. అతడిపై తగిన ఆధారాలు సమర్పిస్తే భారత్ అప్పగింత అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుంటామని ఆ దేశ ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీం మంగళవారం వెల్లడించారు.భారత్ – మలేసియా ద్వైపాక్షిక సంబంధాల ఉన్నతీకరణకు ఈ ఒక్క అంశం అడ్డుపడొద్దని ఇబ్రహీం స్పష్టంచేశారు. మంగళవారం ప్రధాని మోదీ సహా భారత బృందంతో జరిగిన చర్చల్లో జకీర్ నాయక్ అంశం ప్రస్తావనకు రాలేదని తెలిపారు. కొన్నేళ్ల క్రితం ప్రధాని మోదీ ఇతర వేదికలపై ఈ అంశాన్ని లేవనెత్తిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. "ఒక వ్యక్తి లేదా సమూహం గురించే కాకుండా తీవ్రవాదానికి సంబంధించిన ఎలాంటి అంశాన్నైనా మేం చాలా తీవ్రంగా పరిగణిస్తాం. ఆధారాలు సమర్పిస్తే తగిన చర్యలు తీసుకుంటాం. ఆ దిశగా ఎలాంటి సలహాలు, సూచనలు చేసినా స్వీకరిస్తాం" అని ఇబ్రహీం అన్నారు."ఉగ్రవాదాన్ని ఉపేక్షించబోం. కఠినంగా వ్యవహరిస్తాం. ఉగ్రవాదాన్ని అణచివేయటంతో పాటు పలు అంశాల్లో భారత్‌తో కలిసి పనిచేస్తున్నాం. మరింత సహకారం, ద్వైపాక్షిక సంబంధాల బలోపేతాన్ని ఈ ఒక్క కేసు (జకీర్ నాయక్ అంశం) నిరోధించాలని నేను అనుకోను" అని ఇబ్రహీం వ్యాఖ్యానించారు.భారత్, మలేసియాలు తమ సంబంధాలను సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి ఉన్నతీకరించాయి. మూడు రోజుల పర్యటన కోసం అన్వర్ ఇబ్రహీం సోమవారం దిల్లీ వచ్చారు. రక్షణ, వాణిజ్యం, పెట్టుబడులతోపాటు పలు రంగాల్లో సహకార విస్తృతికి మోదీతో చర్చలు జరిపారు. భారత్ నుంచి మలేసియాకు కార్మికులు, నిపుణులను అక్రమ మార్గాల్లో తీసుకెళ్తున్న ఘటనలు పెరుగుతున్నందున, వాటిని నివారించడానికి క్రమబద్ధంగా నియామకాలు జరపాలని రెండు దేశాలు ఒప్పందం కుదుర్చుకున్నాయి.

# శ్రీశైలం హైవే వైపు భవిష్యత్ హైదరాబాద్ !



అమరావతి : హైదరాబాద్ అంటేనే హాట్ ఫేవరేట్. అలాంటి నగరానికి నలువైపులా ఇళ్లలకు.. ఇళ్ల స్థలాలకు మంచి డిమాండ్ ఉంటుంది. అయితే ట్రెండ్ అంటూ చాలా మంది ఒకే వైపు దృష్టి పెట్టడంతో ట్రెండ్ అటు వైపు ఉంటుంది.ధరలు కూడా అటు వైపు ఎక్కువగా ఉంటాయి. కానీ ఒక్కో సారి అభివృద్ధికి ఎంతో అవకాశం ఉన్నా%ా% సరే కొంత వెనుకబాటు ఉండే ప్రాంతాలు ఉంటాయి. అలాంటి వాటిలో శ్రీశైలం హైవే వైపు ఉండే ప్రాంతాలు కొన్ని ఉంటాయి .నిజానికి ఐటీ కారిడార్ కూడా విస్తరించకముందు రియల్ వ్యాపారం ఎక్కువగా శ్రీశైలం హైవే వైపు ఎక్కువగా ఉండేది. తర్వాత వివిధ రకాల ప్రాజెక్టుల కారణంగా డిమాండ్ నలు దిక్కులకు మారింది. అయితే శ్రీశైలం హైవే వైపు మాత్రం ఇంకా పూర్తి స్థాయిలో రియల్ ఎస్టేట్ పుంజుకోలేదు. భవిష్యత్ లో బంగారం అవుతాయని అంచనా వేసినవాళ్లు మాత్రం%ా% పెట్టుబడి పెట్టి ఉన్నారు. ఇప్పుడు కొంత మంది వ్యూహాత్మకంగా శ్రీశైలం హైవే వైపు చూస్తున్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఫోర్త్ సిటీ ముచ్చెర్ల వద్ద వస్తుంది. అక్కడ్నుంచి శ్రీశైలం హైవే పదిహేను కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. హైదరాబాద్ కి, ఇటు ముచ్చెర్లకి రెండిటికీ దగ్గర్లో ఉంది శ్రీశైలం హైవే ఉంటుంది. అందుకే భారీగా పెట్టుబడి పెట్టడం కన్నా.. సింపుల్‌గా పెట్టుబడి పెట్టి ఎక్కువ రిటర్న్ తెచ్చుకోవాలనుకునేవాళ్లు శ్రీశైలం హైవే వైపు చూస్తున్నారు. ముచ్చెర్లలో ఫోర్త్ సిటీ పనులు ప్రారంభమైతే శ్రీశైలం హైవే చుట్టూ డిమాండ్ అనూహ్యంగా పెరగనుంది.శ్రీశైలం హైవేలో వెంచర్లకు కొదవ లేదు. పాతిక లక్షలకు రెండు వందల గజాల వరకూ స్థలం లభిస్తోంది. ఇప్పటికిప్పుడు ఇల్లు కట్టుకోలేకపోయినా.. మరో పదేళ్ల తర్వాత అక్కడ పెద్ద పెద్ద కాలనీలు విస్తరించే అవకాశం ఉంది. అందుకే ఇటీవలి కాలంలో శ్రీశైలం హైవే వేపు.. ఎంక్వయిరీలు పెరుగుతున్నాయి. వచ్చే రెండు, మూడు నెలల్లో%ా% బడా కంపెనీలు కూడా అటు వైపు చూసే అవకాశం ఉంది.

# మద్యంలో సోడా కలుపుకొని తాగుతున్నారా.. ఏమవుతుందో తెలుసా.?



అమరావతి : మద్యపానం ఆరోగ్యానికి హానికరమని తెలిసినా ఈ అలవాటును మానుకోరు. మద్యపానం శరీరంలో ఎన్నో అనారోగ్య సమస్యలకు కారణమవుతుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.అయితే మద్యపానంతో కొందరు సోడా కలుపుకొని తీసుకుంటారు. సోడా కలుపుకొని తీసుకోవడం వల్ల మద్యం గాడత తగ్గుతుందని, రుచి వస్తుందని కొందరు భావిస్తుంటారు. ఇంతకీ మద్యంలో సోడ కలుపుకొని తాగితే ఏమవుతుంది.? దీనివల్ల ఏమైనా లాభాలు ఉంటాయా.? ఇప్పుడు తెలుసుకుందాం.మద్యంలో సోడా కలుపుకొని తాగడం అస్సలు మంచి అలవాటు కాదని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల ఎన్నో రకాల అనారోగ్య సమస్యలు వస్తాయని చెబుతున్నారు. సహజంగానే సోడా అనేది ఒక కార్బోనేటెడ్ డ్రింక్. సోడాలో ఉండే బబుల్స్ కారణంగా శరీరం ఆల్కహాల్‌ను త్వరగా గ్రహించేలా చేస్తాయి. ఈ బబుల్స్ మద్యం పొట్ట నుంచి చాలా త్వరగా పేగులకు వెళ్లేలా చేస్తాయి. దీంతో మద్యం చాలా వేగంగా శరీరంలోకి వెళ్తుంది. ఫలితంగా త్వరగా మత్తు ఎక్కే అవకాశాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. దీంతో త్వరగా నియంత్రణ కోల్పోయే అవకాశాలు ఉంటాయని అంటున్నారు.అంతేకాకుండా సోడాతో కలిపి మద్యం తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బిన భావన కలుగుతుందని అంటున్నారు. ఇక సోడాలో ఉండే ఫ్రక్టోజ్ కార్న్ సిరప్ అనే చక్కెర కారణంగా బరువు పెరగడం, షుగర్ వ్యాధి రావడం వంటి సమస్యలు వస్తాయి. సోడాతో మద్యం సేవిస్తే ఇలాంటి సమస్యలు వచ్చే అవకాశాలు మరింత ఎక్కువగా ఉంటాయి. ఇక సోడాలో ఉండే ఫాస్ఫారిక్ యాసిడ్ ఎముకల ఆరోగ్యాన్ని బలహీనపరుస్తుంది. మూత్ర పిండాల ఆరోగ్యాన్ని సైతం దెబ్బ తీస్తాయి. ఇక దంతాల ఆరోగ్యాన్ని కూడా సోడా దెబ్బ తీస్తుంది.వీటితో పాటు సోడాలో కేలరీలు అధికంగా ఉంటాయి. మద్యంతో కలిపి తీసుకుంటే ఇది మరింత పెరిగే అవకాశం ఉంటుంది. దీంతో బరువు పెరగడంతోపాటు, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.


# కమల ప్రచారానికి పాలస్తీనా సెగ..!



న్యూఢిల్లీ : పాలస్తీనా అనుకూల ఆందోళనకారులు డెమొక్రటిక్ పార్టీ జాతీయ కన్వెన్షన్ వద్ద రెండోరోజు కూడా తీవ్ర స్థాయిలో ఆందోళనకు దిగారు. ఈ విషయాన్ని అమెరికా జాతీయ మీడియా ఎన్‌బీఎస్ పేర్కొంది. నిన్నటినుంచి ఆందోళనకారులు ఇక్కడ భారీగా ప్రదర్శనలు చేపట్టారు. మంగళవారం ఇది తీవ్రరూపం దాల్చింది. సమీపంలోని ఇజ్రాయెల్ కాన్సులేట్‌లోకి వారు దూసుకుపోయేందుకు యత్నించగా.. ప్రత్యేక పోలీస్ బలగాలు వారిని అడ్డుకొన్నాయి. దీంతో ఇజ్రాయెల్ కార్యాలయం చుట్టుపక్కల వీధులు ఉద్రిక్తంగా మారాయి. చాలామంది ఆందోళనకారులు నల్లరంగు దుస్తులు ధరించి, ముఖాలను కవర్ చేసుకొని ఆందోళనలో పాల్గొన్నారు. పోలీసులు వారిని ముందుకుపోనివ్వకుండా అడ్డుకొన్నారు. ఈసందర్భంగా దాదాపు 72 మందిని అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు డీఎన్‌సీ జరుగుతున్న యునైటెడ్ సెంటర్‌కు దాదాపు 2 మైళ్ల దూరంలో ఆందోళనకారులు అమెరికా పతాకాన్ని అగ్నికి ఆహుతి చేశారు. 1968లో వియత్నాం యుద్ధం సమయంలోలా డెమొక్రటిక్ పార్టీ జాతీయ కన్వెన్షన్‌ను చుట్టుముట్టాలని ఆందోళనకారులు భావించారు. పాలస్తీనాలో తక్షణమే కాల్పుల విరమణను చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. డీఎన్‌సీ జరిగిన తొలిరోజు దాదాపు 200 సంఘాలు కలిసి పాలస్తీనాకు మద్దతుగా భారీ ర్యాలీ చేశాయి. దీనిలో దాదాపు 3,500 మంది ఆందోళనకారులు పాల్గొన్నారు. కాల్పుల విరమణ, బందీల విడుదలకు అడ్డంకిగా మారిన విభేదాలను పరిష్కరించుకొనే ఒక ప్రతిపాదనకు ఇజ్రాయెల్ ఆమోదం తెలిపిందని, హమాస్ కూడా దీనికి సమ్మతి తెలపాలని ఆంటోనీ బ్లింకెన్ కోరారు. ఒకవేళ హమాస్ దీనికి అంగీకరించినా.. ఒప్పందం అమలుపై విస్పష్ట అవగాహన కోసం మధ్యవర్తులు ఇంకా కొద్దిరోజులు కసరత్తు చేయాలన్నారు. కొన్ని సంక్లిష్ట అంశాలు ఉన్నాయని, వీటిపై నేతలు కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిఉందని చెప్పారు. బ్లింకెన్.. మంగళవారం ఈజిప్ట్, ఖతార్‌లోని మధ్యవర్తులతో సమావేశమయ్యారు. మరోవైపు కాల్పుల విరమణకు సంబంధించి తమ ముందుంచిన తాజా ప్రతిపాదన.. గతంలో అంగీకరించిన దానికి పూర్తి భిన్నంగా ఉందని హమాస్ వ్యాఖ్యానించింది.

# బాధితురాలి పేరు ఫోటోలను సోషల్ మీడియా నుండి తీసేయండి : సుప్రీం

కోల్‌కతా : కోల్‌కతాలోని ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్‌లో అత్యాచారం, హత్యకు గురైన ట్రైనీ డాక్టర్ పేరు, ఫోటోలు, వీడియోలను అన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల నుండి తొలగించాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం కోల్‌కతా కేసుపై విచారణ చేపట్టింది. లైంగిక వేధింపులకు గురైన బాధితురాలి గుర్తింపును బహిర్గతం చేయడం నిపున్ సక్సేనా కేసులో ఇచ్చిన సుప్రీం కోర్టు ఆదేశాలను ఉల్లంఘించడమేనన్నారు. బాధితురాలి మృతదేహాన్ని బయటకు తీసిన తర్వాత సోషల్, ఎలక్ట్రానిక్ మీడియాలు వ్యక్తి గుర్తింపు, మృతదేహం ఛాయాచిత్రాలను ప్రచురించాయి. అందుకే కోర్టు నిషేధాజ్ఞను జారీ చేయవలసి ఉందని, అన్ని సామాజిక, ఎలక్ట్రానిక్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల నుంచి బాధితురాలి ఫొటోలు, పేరు' తొలగించాలని సీజేఐ డీవై చంద్రచూడ్ ఆదేశించారు. ట్రైనీ డాక్టర్ గుర్తింపును సోషల్ మీడియాలో బహిర్గతం చేయడాన్ని వ్యతిరేకిస్తూ న్యాయవాది కిన్నోరి ఘోష్, ఇతరులు దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తులు జేబీ పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారించింది. బాధితురాలి పేరు, సంబంధిత హ్యాష్‌ట్యాగ్‌లు.. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఎక్స్ సహా ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో విస్తృతంగా వ్యాపించాయని పిటిషన్‌లో పేర్కొన్నారు.



మరణించినవారి పేరు సోషల్ మీడియాలో ప్రచురించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. 'ఛాయాచిత్రాలు, వీడియో క్లిప్‌లు మీడియా అంతటా ఉన్నాయి. ఇది చాలా ఆందోళనకరమైనది.' అని కోర్టు అభిప్రాయపడింది. 2018లో నిపున్ సక్సేనా కేసు తీర్పులో అత్యున్నత న్యాయస్థానం ఇలా ఆదేశించింది. 'ఎవరూ బాధితురాలి పేరును ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా మొదలైన వాటిలో ముద్రించకూడదు, ప్రచురించకూడదు. వారి వాస్తవాలను బహిర్గతం చేయకూడదు.' అని సుప్రీం కోర్టు స్పష్టంగా ఆదేశించింది.

# ప్రపంచంలోనే అత్యుత్తమ గవర్నర్‌గా దాస్



అమరావతి : ప్రపంచంలోని సెంట్రల్ బ్యాంకు గవర్నర్లలో భారతీయ రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ అత్యుత్తమ బ్యాంకర్‌గా నిలిచారు. అంతర్జాతీయ స్థాయిలో దాస్ ఈ గుర్తింపు పొందడం ఇది వరుసగా రెండోసారి. అమెరికాకు చెందిన గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజీన్ తాజాగా సెంట్రల్ బ్యాంక్ గవర్నర్లకు ర్యాంకులు ప్రకటించింది. ఈ ర్యాంకుల్లో ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ మరోసారి అగ్రస్థానంలో నిలిచారు. 'గ్లోబల్ ఫైనాన్స్ సెంట్రల్ బ్యాంకర్ రిపోర్ట్ కార్డ్స్ 2024'లో దాస్‌కు 'ఏం' రేటింగ్ లభించింది. గ్లోబర్ ర్యాంకుల్లో భాగంగా ద్రవ్యోల్బణ కట్టడి, ఆర్థికాభివృద్ధి లక్ష్యాలు, కరెన్సీ స్థిరత్వం, వడ్డీ రేట్ల నిర్వహణ ఆధారంగా 'ఏ' నుంచి 'ఎఫ్' వరకు గ్రేడ్‌లను కేటాయిస్తారు. అద్భుతమైన పనితీరు కనబరిస్తే ఏం ర్యాంకు ఇస్తారు. అధ్వాన పనితీరుకు 'ఎఫ్' రేటింగ్ కేటాయిస్తారు. శక్తికాంత దాస్‌తో పాటు డెన్మార్క్ సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ క్రిస్టియన్ కెట్టల్, థాసన్, స్విట్జర్లాండ్(స్విస్ సెంట్రల్ బ్యాంక్)గవర్నర్ థామస్ జె.జోర్డాన్‌లకు ఏం రేటింగ్ దక్కింది.

# అమెరికాలో భారత అంధ క్రికెటర్ల పర్యటన.. అండగా నిలిచిన 'షికాగో తానా'

అమరావతి : క్రికెట్ అంటే భారతీయులకు పిచ్చి. మన దేశంలో అత్యంత ఆదరణ ఉన్న క్రీడ అందే. క్రికెట్ అన్నా.. క్రికెట్ ఆటగాళ్లన్నా పడిచచ్చేంత అభిమానులు ఉన్నారు. ఇక క్రి కెటర్లను దేవుళ్లుగా కూడా కొలుస్తున్నారు. ఈట్ క్రికెట్.. డ్రింక్ క్రికెట్.. స్లీప్ క్రికెట్.. ఇదీ భారతీయ క్రికెట్ అభిమానుల తీరు. అంతలా ఆసక్తి చూపుతారు క్రికెట్ అంటే. అందుకే భారత్‌లో అత్యంత ఆదరణ ఉన్న క్రీడగా క్రికెట్ గుర్తింపు పొందింది. ఇక క్రికెట్‌కు వయోబేధం, వైకల్యం అడ్డు రావని నిరూపిస్తున్నారు భారతీయులు. అంతలా ఆదరణ ఉన్న క్రికెట్‌లో అంధులు కూడా రాణిస్తున్నారు. భారత్‌లో ఈమేరకు ఒక అంధ క్రికెట్ జట్టు కూడా ఉంది. క్రికెట్‌పై ఉన్న ఆసక్తితో అంధులు ఆడుతున్నారు. రాణిస్తున్నారు. మన భారత అంధ క్రికెట్ జట్టు ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తోంది. అక్కడ మన క్రికెటర్లకు అనూహ్య మద్దతు లభిస్తోంది. టీమిండియా అంధ క్రికెటర్లను 'తానా' అక్కున చేర్చుకుంది. తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా(తానా) ఆధ్వర్యంలో ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన, భారత పురుషుల అంధుల క్రికెట్ జట్టు కోసం మీట్-గ్రీట్ ఈవెంట్‌ను నేపర్‌విల్లేలోని మాల్ ఆఫ్ ఇండియాలో నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భారత అంధ క్రికెటర్లు పాల్గొన్నారు. తానాతోపాటు తెలుగు, ఇతర భారతీయ స్వచ్ఛంధ సంస్థలు భారత అంధ క్రికెటర్లకు మద్దతుగా నిలిచారు. అంధ క్రికెటర్లు అందరిలో స్ఫూర్తి నింపుతున్నారని అభినందనలు తెలిపారు.

**–అవగాహన కల్పించేందుకే..**

బెంగళూరుకు చెందిన సమర్ధనం ట్రస్ట్, క్యాబి ఆధ్వర్యంలో భారత అంధ క్రికెటర్లు అమెరికాలోని పలు నగరాల్లో పర్యటిస్తున్నారు. అంధుల క్రికెట్‌పై అవగాహన కల్పించటం, 2028 పారా ఒలింపిక్స్‌లో భారత అంధుల క్రికెట్ జట్టు ప్రాతినిధ్యానికి ఆర్థిక వనరులు చేకూర్చటం వీరి అమెరికా పర్యటన ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా చికాగోలో తానా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలు సంస్థలు కూడా పాల్గొని భారత అంధ క్రికెటర్లకు తమ మద్దతు ప్రకటించాయి. వారి కోసం "షికాగో తానా" ఆధ్వర్యంలో విందు, పరిచయ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భారత అంధుల క్రికెట్ జట్టు సభ్యులను మెంటార్ ధీరజ్ అంధుల క్రికెట్లో మూడు కేటగిరీలను, వాటి విభజనను తానా సభ్యులకు




వివరించారు. ఈ మూడు గ్రూపుల ఆధారంగానే క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహిస్తామని తెలిపారు.

**–తెలుగు, గుజరాతీ ఆటగాళ్లు..**

ఈ అంధుల క్రికెట్ జట్టులో తెలుగు, గుజరాతీ ఆటగాళ్లు ఎక్కువగా ఉన్నారు. అంధత్వాన్ని అధిగమించి ఆటను జయించిన ఈ ఆటగాళ్లను చూసి అందరం స్ఫూర్తి పొందాలని తానా కల్చరల్ సర్వీస్ కో–ఆర్డినేటర్ డా. ఉమా కటికి (ఆరమండ్ల) గారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అంధ క్రికెటర్లకు 'తానా కల్చరల్ సర్వీస్ కో–ఆర్డినేటర్ డా. ఉమా కటికి (ఆరమండ్ల) గారు తానా పేరు మీద చెక్ నందించి ఆర్థిక సాయం చేశారు. ఇలాంటి క్రికెటర్లను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కొనియాడారు. ప్రవాస భారతీయులందరు వారందరికీ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన, భారత పురుషుల అంధుల క్రికెట్ జట్టు కోసం మీట్ –గ్రీట్ ఈవెంట్‌ను నేపర్‌విల్లేలోని మాల్ ఆఫ్ ఇండియాలో నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. అంధ క్రికెటర్లకు తానా మద్దతు ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. వారు ఆడే మ్యాచ్ లకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అంధ క్రికెటర్లు నిజమైన క్రీడాస్ఫూర్తి, స్థితిస్థాపకత, అచంచలమైన ఆత్మవిశ్వాసం కలిగి ఉంటారన్నారు. సవాళ్లు, పరిమితులను నిర్వచించే ప్రపంచంలో ఈ బృందం పరిమితులను మనం సృష్టించినంత వాస్తవమని మాకు చూపిందన్నారు. వారు అసాధారణ నైపుణ్యం, సంకల్పం కోరుకునే క్రీడలో రాణించడమే కాకుండా, ఛాంపియన్‌గా ఉండటం గొప్ప విషయమన్నారు. మన భారతీయ హీరోలను గౌరవించేందుకు తానా పేరుతో చెక్కును అందించామని తెలిపారు.

# చంద్రబాబు చేతికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం రిపోర్ట్: అమలు అప్పుడే



అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలోని తెలుగుదేశం–జనసేన– భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి అధికారంలోకి రావడానికి దోహదం చేసిన సూపర్ 6 పథకాల్లో ఒకటి– రాష్ట్రవ్యాప్తంగా ఏపీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలన్నర రోజులు గడిచిపోయాయి. అయినప్పటికీ– ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు కావట్లేదు. ఆ మాటకొస్తే ఇప్పటివరకు ఈ సూపర్ 6లో అమలు చేసిన హామీలు రెండే. అది– సామాజిక భద్రత కింద పింఛన్ల మొత్తం పెంపు, అన్నా క్యాంటీన్ల ఏర్పాటు. గతంలో 3,000 రూపాయలు ఉన్న ఆ పింఛన్ మొత్తాన్ని 4,000 రూపాయలకు పెంచింది చంద్రబాబు– పవన్ కల్యాణ్ సర్కార్. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 15వ తేదీన అన్న క్యాంటీన్లను ఇటీవలే ప్రారంభించింది. ఇక మిగిలిన హామీలు గానీ, చేసిన సంతకాలకు గానీ ఇప్పటివరకు ఎలాంటి గ్యారంటీ లేకుండాపోయింది. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇప్పటివరకు విడుదల కాలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఏపీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించడానికి ఉద్దేశించిన మహాశక్తి పథకం అమలు ఊసే లేదు. మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీ మాటే ఎత్తట్లేదు. ఉచిత ఇసుక అంటూ ప్రకటించినప్పటికీ.. టన్నుకు 1,400 రూపాయల మొత్తాన్ని వసూలు చేస్తోంది ప్రభుత్వం. ఈ పరిస్థితుల్లో చంద్రబాబు.. నేడు ఉచిత బస్సు ప్రయాణ పథకంపై నేడు సమీక్ష సమావేశాన్ని నిర్వహించనున్నారు. దీనిపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ తన నివేదికను సిద్ధం చేసింది. ఈ నివేదికలో పొందుపరిచిన అంశాల గురించి చంద్రబాబు ఆరా తీయనున్నారు. ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోకుండా ఈ పథకాన్ని అమలు చేయడం సరికాదని కమిటీ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. దీన్ని అమలులోకి తీసుకొచ్చినప్పటి నుంచే బస్సుల్లో రద్దీ భారీగా పెరుగుతుందని, దానికి అనుగుణంగా ముందస్తు చర్యలు తీసుకోక తప్పదని సూచించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా కొత్త బస్సులను కొనుగోలు చేయడం, ప్రస్తుతం ఆర్టీసీలో ఖాళీగా ఉన్న డ్రైవర్ల పోస్టులను భర్తీ చేయడం, ఇతర సిబ్బంది సంఖ్యను పెంచుకోవాల్సి ఉంటుందని నివేదిలో పొందుపర్చినట్లు చెబుతున్నారు. ఇప్పుడు ఉన్న బస్సులు, సిబ్బంది, డ్రైవర్లతోనే ఈ పథకాన్ని అమలు చేయడం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయనీ అంచనా వేసినట్లు సమాచారం. అదనంగా కనీసం 2,000 కొత్త బస్సులను కొనుగోలు చేయాలని సూచించినట్లు చెబుతున్నారు.

# రాయచోటి రూరల్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన వరప్రసాద్



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) ఆగస్టు 21 : రాయచోటి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా వరప్రసాద్ ఈరోజు బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా రాయచోటి రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషను బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ జిల్లా ఉన్నత అధికారుల ఆదేశం మేరకు మండలంలో ఎర్రచందనం, గుట్కా, స్మగ్లింగ్, గంజాయి, అక్రమ సారా కాచే వారిని, అక్రమంగా సారా తరలించే వారిపై కేసులు బనాయించి వారిపై ఉక్కు పాదం మోపుతామన్నారు. సర్కిల్ పరిధిలో ప్రజలు, నాయకులతో కలిసిమెలిసి ఉండి సర్కిల్ పరిధిలో మంచి పేరు తీసుకొస్తామని అన్నారు. ఎవరైనా చట్టాలను అతిక్రమించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. యువత ఎక్కువగా వ్యసనాలకు లోను కాకుండా మంచి మార్గంలో వారిని నడిపించడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించేలా కృషి చేస్తానన్నారు. విధి నిర్వహణలో ఎస్ఐలతో, పోలీస్ సిబ్బందికి తగిన విధంగా సూచనలు ఇచ్చి పై అధికారుల ఆదేశానుసారం నడుచుకుంటానని తెలిపారు.

# ప్రపంచ కవితా దినోత్సవ సభ

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 21 : భావ ప్రకటనకు భాష ఒక సాధనమని కవిత్వం ఇంకా గొప్ప సాధనమని ప్రజా కవి వైద్యవిద్వాన్ డాక్టర్ ఎస్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆగస్టు 21 వ తారీకున బాపట్ల జమేదార్ పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన ప్రపంచ కవితాదినోత్సవ సభకు శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఏదైనా ఒక విషయాన్ని మాటగా కన్నా కవిత్వంగా చెపితే మనసుకు హత్తుకు పోతుంది అన్నారు. చాలా కాలం గుర్తుంటుందని అన్నారు. కవిత్వానికి సంగీతం తొడయితే పాటగా మారి చెవులకు ఇంపుగా మనసుకు ఆనందాన్ని కలిగిస్తుందని వివరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ మాట్లాడుతూ 1999వ సంవత్సరం ప్యారిస్ లో యునెస్కో వారి 30వ సమావేశంలో ఆగస్టు 21వ తేదీని ప్రపంచ కవితా దినోత్సవం గా ప్రకటించారని అన్నారు. ఆనాడు ప్రపంచవ్యాప్తంగా కవిత్వం యొక్క ఔన్నత్యాన్ని గురించి సభలు సమావేశాలు ఏర్పాటు చేయటం కవులను సత్కరించటం వంటి కార్యక్రమాలు జరుగుతాయని తెలియజేశారు. ఆదం షఫీ మాట్లాడుతూ కవిత్వం ప్రతి భాషలోనూ ఉందని కాలాను గుణంగా కవిత్వం తన రూపు రేఖలను మార్చుకుంటూ సామాన్య ప్రజలకు



కూడా చేరువైందని అన్నారు. లిపి లేని భాషలలో కూడా కవిత్వం ఉందని ఆయా భాషలు మాట్లాడేవారు తమ ఉత్సవాలలో శుభకార్యాలలో వివిధ గీతాలు ఆలపిస్తూ ఉంటారని అది కూడా కవిత్వమేనని అన్నారు. కవిత్వం మానవ జీవితంలో ఒక ప్రధాన భాగం అని తెలియజేశారు. ఈ సభలో ఏం జాకబ్ కస్తూరి శ్రీనివాసరావు బొద్దుపల్లి శ్రీరామ చంద్రమూర్తి పువ్వాడ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు నిర్వహించండి



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) ఆగస్టు 21 : జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు ఆగస్టు 23వ తేదీన జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి శివ ప్రకాష్ రెడ్డి ప్రధానోపాధ్యాయులకు సూచించారు. మంగళవారం ఉదయం తన కార్యాలయంలో జాతీయ అంతరిక్ష దినోత్సవానికి సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రయాన్–3 యొక్క విజయాన్ని గుర్తుచేసుకోవడానికి భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆగస్టు 23వ తేదీని "జాతీయ అంతరిక్ష దినోత్సవం"గా ప్రకటించిందని ఆయన తెలిపారు. కాబట్టి అన్ని పాఠశాలలు మరియు శిక్షణా సంస్థలలో విద్యార్థులకు వర్క్‌షాప్ లు, ప్రదర్శనలు, ఉపన్యాసాలు నిర్వహించాలని అన్నారు. "చంద్రుడిని స్పృశించినపుడు – జీవితాలను స్పృశించవచ్చును" అనునది 2024 వ సంవత్సరపు జాతీయ అంతరిక్ష దినోత్సవం యొక్క ఇతివృతంగా నిర్ణయించబడిందని అన్నారు. చంద్రయాన్ పై 10 ప్రత్యేక పుస్తకాలు, 13 ప్రాంతీయ భాషలలో రూపొందించబడ్డాయన్నారు. ఇవి జాతీయ డిజిటల్ లైబ్రరీ "భారత్ ఆన్ ది మూన్" మరియు "దీక్ష" వేదికలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటిని ఉపాధ్యాయులు చదివి, విద్యార్థులు చదివేటట్లు ప్రోత్సహించాలన్నారు."భారత్ ఆన్ ది మూన్" పోర్టల్‌లో నమోదు చేసుకోవడానికి మరియు వివిధ కార్యకలాపాలలో పాల్గొనడానికి విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. అంతరిక్ష సంబంధిత కార్యకలాపాలపై అవగాహన పొందిన తర్వాత అన్ని పాఠశాలలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు, చంద్రయాన్ నమూనా తయారీ, మరియు పెయింటింగ్ పోటీలు నిర్వహించాలన్నారు. చంద్రయాన్ విజయం పై జాతీయ విద్యా పరిశోధనా సంస్థ రూపొందించిన వీడియోను జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా అన్ని పాఠశాలలలో ప్రదర్శించాలన్నారు. అంతరిక్ష పరిజ్ఞానం కలిగిన ప్రముఖ వ్యక్తులను ముఖ్య అతిథిగా ఆహ్వానించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, ఏడి ప్రసాద్ బాబు, ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస రాజు పాల్గొన్నారు.

# Mysterious Overturning of INS Brahmaputra: An Incident Amidst a String of Naval Accidents

In a perplexing and unfortunate turn of events, the Indian Navy's INS Brahmaputra warship, which was docked at the Mumbai Dockyard for refitting, overturned under mysterious circumstances.The incident, which began with a fire breaking out on Sunday, has led to significant damage to the vessel and a sailor reported missing.On Sunday evening, a fire broke out aboard the INS Brahmaputra, a multi-role frigate, while it was undergoing refit at the Naval Dockyard in Mumbai. According to Navy spokesperson Commander Vivek Madhwal, the fire was brought under control by Monday morning with the assistance of firefighters stationed at the dockyard and other warships present at the port. However, the damage assessment revealed substantial harm caused by the fire.The situation worsened on Monday afternoon when the Brahmaputra suddenly overturned towards the port. Despite concerted efforts, the warship could not be righted. While all sailors on board were safely evacuated, one sailor remains unaccounted for, and the search for the missing personnel continues.

**About INS Brahmaputra**

The INS Brahmaputra, approximately 125 meters long and weighing about 4,000 tons, was built by the Garden Reach Shipbuilders and Engineers in Kolkata and commissioned into the Indian Navy in 2000. It is equipped with a range of weapons, including surface-to-surface missiles, surface-to-air missiles, medium-range guns, anti-submarine rockets, radars, sonars, and electronic warfare systems. The ship also has the capability to deploy a helicopter and has been involved in numerous long-distance missions and rescue operations, including Operation Sukoon in 2006,



which evacuated Indian nationals from Lebanon during the Israel-Hezbollah conflict.

**Investigation Ordered**

The Indian Navy has ordered an investigation into the latest incident involving INS Brahmaputra. The inquiry aims to uncover the cause of the fire and the subsequent capsizing of the warship. Given the extent of the damage, it appears unlikely that the vessel can be salvaged.The INS Brahmaputra incident is a stark reminder of the challenges and risks faced by the Indian Navy. Over the past decade, the navy has experienced several high-profile accidents that have raised concerns about safety protocols and the operational readiness of its fleet.

2024: INS Brahmaputra turned turtle after a fire.Previous IncidentsThis incident is not an isolated one; the Indian Navy has faced a series of accidents involving its vessels over the years.In 2016, a similar incident occurred when INS Betwa, another frigate of the same class, capsized while undocking at the same naval dockyard. That accident resulted in the tragic loss of two sailors and injuries to 14 others. INS Betwa had previously run aground and collided with an unidentified object in 2014, adding to the string of mishaps.

2016: INS Betwa frigate capsized (turned right after assistance from a US marine company 04 months later).In 2011, the frigate INS Vindhyagiri sank after a collision with a merchant vessel, MV Nordlake, while entering the Mumbai dockyard. The collision resulted in a fire that caused the ship to capsize. Similarly, in 2013, a fire broke out on India's only aircraft carrier at the time, INS Viraat, off the coast of Mumbai.

2013: INS Sindhurakshak submarine mysterious blast & fire led to the death of 18 naval personnel including 03 officers.String of Incidents related to frigates, nuclear submarines and other naval ships The year 2014 was particularly challenging for the Indian Navy, marked by multiple incidents. The tank-landing ship INS Airavat ran aground in Visakhapatnam, causing severe damage to its propellers. Later that year, a fire onboard the Russian-made submarine INS Sindhuratna led to the resignation of the then-Indian Navy chief, Admiral DK Joshi, who took moral responsibility for the string of accidents under his command.In 2014, another Russian-made submarine, INS Sindhurakshak, exploded and sank while docked in Mumbai, resulting in the loss of 18 crew members. This was one of the worst maritime disasters in India's recent history.Based on the information available in the public domain, in 2017, India's first indigenously developed nuclear-powered ballistic submarine, INS Arihant, was rendered inoperative after an aft hatch was left open, causing seawater to flood the propulsion area. The submarine was out of operation for 10 months and had to undergo extensive repairs. The incident underscored the critical importance of adhering to stringent safety protocols, especially for strategic assets like nuclear submarines.It has been reported previously, the INS Chakra, a nuclear submarine leased from Russia, also suffered damage to its sonar domes while entering the Visakhapatnam harbour in 2017. Although the INS Chakra's primary role is training and escorting, the damage highlighted vulnerabilities in the operational deployment of India's naval assets.The repeated incidents involving naval vessels, from frigates to nuclear submarines, point to a need for robust safety measures and thorough investigations to prevent future mishaps. The Indian Navy's operational capabilities are crucial, not only for national security but also for maintaining its role as a first responder in the Indian Ocean Region and contributing to international maritime security.In conclusion, the overturning of INS Brahmaputra adds to a troubling list of naval accidents that have plagued the Indian Navy in recent years. The incident calls for immediate and comprehensive investigations to identify and address the root causes. Strengthening safety protocols and ensuring rigorous adherence to operational procedures will be vital in safeguarding the lives of sailors and the integrity of India's naval fleet. As the search continues for the missing sailor and the investigation progresses, the Indian Navy must take decisive steps to enhance its safety culture and operational resilience.

**Reaction on the Social Media**

"Difficult to reconcile how an activity like firefighting meant to fight one calamity (fire) leads to another (flooding/capsize). IN ships Taragiri (1994), Vindhyagiri (2011) & now Brahmaputra. A very disturbing set & dubious distinction. Serious introspection/correction reqd."

# What is Nirmala Sitharaman's Educational Qualification..!

What is Nirmala Sitharaman's Educational Qualification..!?Nirmala Sitharaman, who has presented the Union Budget for the financial year 2024-25, is an economist.Let's learn about her early education, higher education, and political life. nirmala sitharaman, who is the Finance minister of India, presented the budget for the financial year 2024-25 of the Union government headed by prime minister Modi today. This is the 7th Union Budget presented by her in a row. nirmala sitharaman has also broken the record of former prime minister Morarji Desai who presented the Union Budget 6 times in a row. Nirmala Sitharaman's academic qualification, who has such honor, how did she enter politics? Let's find out.Nirmala Sitharaman Elementary Education; nirmala sitharaman is a native of Madurai. Her father Narayanan worked in indian Railways. Born on 18 august 1959 in Madurai, nirmala sitharaman began her primary education at the Sacred heart Convent Anglo-Indian High school in Villupuram. At that time, nirmala sitharaman focused on economics and social sciences. Nirmala Sitharaman's Higher Education: nirmala sitharaman graduated from Seethalakshmi Ramaswa my College, tiruchirappalli with a bachelor's degree in economics.She then moved to delhi and joined the prestigious jawaharlal nehru University (JNU) for her MA in Economics. After completing it, she completed in economics and joined Ph.D. nirmala sitharaman, who researched the Indo-European textile trade, abandoned her PhD studies halfway through her marriage and moved to london with her husband. She stayed there for a few years.

# India reopens embassy in Libya after 5 years

India has reopened its embassy in Libya a little more than five years after it was closed because of the worsening security situation in the north African country, which continues to have about 3,000 Indian nationals.The reopening of the mission, which was maintained by skeletal staff that included a consular clerk, was announced during a news conference on Monday by the foreign ministry under Libya's National Unity Government based in Tripoli. India's new chargé d'affaires for the mission, Mohammed Aleem, was present at the event.Libya's foreign ministry said in a statement on its Facebook page that the director of the department of Asia and Australia affairs, Nouri Fadel Al-Kaseh, met Aleem on Monday and discussed the resumption of work at the Indian embassy in Tripoli. Since the closure of the embassy in April 2019, the Indian envoy to Tunisia had been handling relations with Libya.Among the activities that will be resumed at the Indian embassy are the granting of visas to Libyan citizens and checking the employment conditions for Indian expatriates, the statement said."During the meeting, the two



sides expressed the desire of Libya and India to activate friendly relations and cooperation in all spheres, which is an important step for both friendly countries," the statement, issued in Arabic, said. The National Unity Government will continue its efforts for more countries to reopen their embassies in Libya.Prior to the uprising against Libyan leader Muammar Gaddafi in 2011, about 18,000 Indians worked in the country. Amid the fragile security situation in Libya in 2014, some 3,800 Indian nationals were repatriated, including six who had been kidnapped by the Islamic State.The mission in Libya was temporarily relocated to Tunisia and then Malta, before it resumed its operations in Tripoli in 2012. The embassy was closed down in 2019 because of the worsening security situation, and it was maintained by a skeletal staff comprising a consular clerk and a gardener.Despite the poor security situation in recent years, hundreds of Indians have made their way back to Libya through third countries in search of jobs. In September 2020, seven Indian workers were kidnapped while on their way from Benghazi to Tripoli. In February 2022, 27 Indian workers were evacuated from Benghazi in eastern Libya with the help of the International Organisation for Migration.According to the external affairs ministry, there were about 3,000 Indians in Libya as of late 2022. Most of them are blue collar workers and the figures include a few professionals and Indians who have married Libyans and lived in the country for several years.Libya continues to be divided between two administrations, one based in the east, and another in the western capital of Tripoli. The two sides signed a ceasefire in 2020 and the internationally recognised National Unity Government was formed in Tripoli in 2021. However, the Parliament based in the east formed a rival administration named the Government of National Stability in 2022.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

రాయల్ సినిమా

Dolby ATMOS

రాయల్ స్పోర్ట్స్

# అవన్నీ పుకార్లేనన్న అశ్విన్



ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొంది జూన్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన కల్కి 2898 AD చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదు చేసింది. దాదాపు వెయ్యి కోట్ల వసూళ్లు సాధించిన కల్కి సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. సాధారణంగా మూడు నాలుగు వారాల్లోనే ఓటీటీ లో సినిమాలు వస్తున్నాయి. కానీ ఈ సినిమా మాత్రం దాదాపు రెండు నెలల తర్వాతే ఓటీటీ స్ట్రీమింగ్ అవ్వబోతుంది. ఆగస్టు 22న ఈ సినిమా నెట్ ఫ్లిక్స్ తో పాటు అమెజాన్ లో స్ట్రీమింగ్ అవ్వబోతుంది. కల్కి సీక్వెల్ గురించి అప్పుడే ప్రచారం జోరుగా సాగుతోంది.కల్కి కథ మొత్తం కూడా పార్ట్ 2 లో ఉంటుంది అంటూ చిత్ర యూనిట్ సభ్యులు ఆఫ్ ది రికార్డ్ అంటున్నారు. ఈ సమయంలో సోషల్ మీడియాలో కల్కి 2 కథ అంటూ రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దుల్కర్ సల్మాన్ రెండో పార్ట్ లో కీలక పాత్రలో కనిపించబోతున్నాడని, ప్రభాస్ టైమ్ ట్రావెల్ చేయనున్నాడని కూడా వార్తలు వస్తున్నాయి. రెండో పార్ట్ లో దుల్కర్ సల్మాన్ పాత్ర ద్వారా ప్రభాస్ పాత్ర గురించి తెలియజేయనున్నారని, సుప్రీమ్ యాస్కిన్ తో ప్రభాస్ చేసే యుద్ధం లో విజయ్ దేవరకొండ పాత్రను కూడా చూడబోతున్నామని తెగ ప్రచారం చేస్తున్నారు.కల్కి 2898 AD పార్ట్ 2 గురించి సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పై దర్శకుడు నాగ్ అశ్విన్ స్పందించాడు. ఇప్పటి వరకు కల్కి 2 కథ గురించి ఎక్కడ రివీల్ చేయలేదు. సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మకకుండా కథ కోసం పార్ట్ 2 వచ్చే వరకు వెయిట్ చేయండి అంటూ దర్శకుడు చెప్పుకొచ్చాడు. పార్ట్ 2 కథ ఇప్పటికే ఫైనల్ అవ్వడంతో పాటు కొన్ని సన్నివేశాల చిత్రీకరణ కూడా జరిగింది. బ్యాలెన్స్ వర్క్ ను ఈ ఏడాది చివరి నుంచి మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయి. 2026లో సినిమాను విడుదల చేస్తారని సమాచారం అందుతోంది.ఈ సినిమాలో ప్రభాస్ తో పాటు అమితాబచ్చన్, దీపికా పదుకునే, దిశా పటానీ ఇంకా ఎంతో మంది ప్రముఖ నటీనటులు నటించారు. విజయ్ దేవరకొండ, మృణాల్, రాజమౌళి, రామ్ గోపాల్ వర్మ ఇంకా పలువురు కల్కి లో గెస్ట్ అప్పియరెన్స్ ఇచ్చి కన్నుల విందు చేశారు. పార్ట్ 2 లో కూడా ఇలాంటి గెస్ట్ అప్పియరెన్స్ ఉండాలని ఫ్యాన్స్ మరియు ప్రేక్షకులు కోరుకుంటున్నారు. ప్రస్తుతానికి కల్కి 2 గురించి ఎలాంటి సందడి అయితే లేదు. ప్రభాస్ రాజా సాబ్ మరియు ఫౌజీ సినిమాల షూటింగ్స్ పై దృష్టి పెట్టాడు. ఆ సినిమాల తర్వాత కల్కి 2 ఉండే అవకాశాలు ఉన్నాయి.

# సరిపోదా శనివారం.. ఆత్రేయ మళ్ళీ అదే రిస్క్?




నాచురల్ స్టార్ నాని హీరోగా వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో తెరకెక్కి ఆగష్టు 30న ప్రేక్షకుల ముందుకి రాబోతున్న చిత్రం సరిపోదా శనివారం. డివివి దానయ్య నిర్మించిన ఈ సినిమాని పాన్ ఇండియా రేంజ్ లో ఐదు భాషలలో రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే మూవీ నుంచి వచ్చిన ట్రైలర్ కి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. దీంతో సరిపోదా శనివారం సినిమాపైన ఎక్స్ పెక్టేషన్స్ పెరిగాయి. కచ్చితంగా నాని కెరియర్ లో మరో 100 కోట్ల కలెక్షన్స్ చిత్రంగా ఈ మూవీ మారుతుందని అంచనా వేస్తున్నారు.దసరా, హాయ్ నాన్నల తర్వాత హ్యాట్రిక్ హిట్ ని ఈ చిత్రంతో అందుకోవాలని నాని అనుకుంటున్నారు. ఇదిలా ఉంటే సినిమాకి సుమారు 174 నిమిషాల 50 సెకండ్స్ రన్ టైం ఉందంట. సుదీర్ఘ రన్ టైం అనేది ఒక్కోసారి సినిమాలకి పాజిటివ్ అవుతుంది. ఒక్కోసారి అదే నెగిటివ్ అయ్యే ఛాన్స్ ఉంది. గతంలో సినిమా కథలని మూడు గంటల నిడివిలో చెప్పేవారు. తరువాత ఈ రన్ టైం క్రమంగా తగ్గిపోయి 2 గంటలకి వచ్చేసింది. 2-2:30 గంటల మధ్యలోనే ఇప్పుడు చాలా సినిమాలు ఉంటున్నాయి.అయిన కూడా కొన్ని సినిమాలు కథ బాగా ల్యాగ్ ఉందనే విమర్శలని ఎదుర్కొన్నాయి. యానిమల్ సినిమా కథ నిడివి మూడు గంటలకి పైగా ఉన్న బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ప్రేక్షకులకి ఎక్కడా బోర్ కొట్టలేదు. గత నెల రిలీజ్ అయిన కల్కి మూవీ రన్ టైం కూడా 3 గంటలకి పైగానే ఉన్న సూపర్ హిట్ అయ్యింది. అదే భారతీయుడు 2 మూవీకి 3 గంటల నిడివి రన్ టైం మైనస్ అయ్యింది.గతంలో వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో నాని అంటే సుందరానికి సినిమా చేశారు. ఈ సినిమా 176 నిమిషాల నిడివి ఉంది. అంటే సుమారు 3 గంటలకి 4 నిమిషాలు తక్కువ. ఆ సినిమా ల్యాగ్ అయ్యిందనే విమర్శలు ఎదుర్కొంది. అందుకే పూర్తిస్థాయిలో క్లిక్ అవ్వలేదు. ఈ సారి సరిపోదా శనివారం మూవీలో డ్రామా కంటే యాక్షన్ ఎలిమెంట్స్ ఎక్కువగా ఉండబోతున్నాయి. వివేక్ ఆత్రేయ కూడా తన కంఫర్ట్ జోన్ నుంచి బయటకొచ్చి ఈ మూవీ చేశారు.సరిపోదా శనివారం సినిమాకి 174 నిమిషాల 50 సెకండ్స్ రన్ టైం ఉంది. అంటే సుమారు 5 నిమిషాల తక్కువ 3 గంటల నిడివితో ఈ మూవీ ఉండబోతోందని అర్ధమవుతోంది. యాక్షన్ కథలకి నిడివి ఎక్కువ ఉన్న బోర్ కొట్టకుండా కథనం ఉంటే క్లిక్ అయ్యే అవకాశాలు ఉన్నాయని యానిమల్ ప్రూవ్ చేసింది. మరి నానికి సరిపోదా శనివారం సినిమాకి ఈ రన్ టైం ఎలాంటి ఫలితం ఇస్తుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# రామ్‌కి అట్లీ, జెనీలియా అంత క్లోజా!



టాలీవుడ్ హీరోలకు క్లోజ్ ఫ్రెండ్స్ అంటే ఎవరుంటారు? తెలుగు పరిశ్రమకు చెందిన వారే ఉండటానికి అవకాశం ఉంటుంది. ఎందుకంటే అంతా హైదరాబాద్ లోనే ఉంటారు. ఒకే పరిశ్రమలో కలిసి మెలిసి పనిచేస్తారు కాబట్టి క్లోజ్ అవ్వడానికి అవకాశం ఉంటుంది. రామ్ చరణ్-ఎన్టీఆర్ ఆర్ ఆర్ ఆర్‌తో క్లోజ్ ఫ్రెండ్స్ గా మారారు. బాహుబలితో ప్రభాస్-రానా క్లోజ్ అయ్యారు.గోపీచంద్-ప్రభాస్ నటులు కాకముందే బెస్ట్ ఫ్రెండ్స్ గా ఉన్నారు. ఇలా చాలా మంది హీరోల బెస్టీ ఎవరంటే? టాలీవుడ్ కి చెందిన నటుల పేర్లే చెబుతారు. కానీ ఎనర్జిటిక్ స్టార్ రామ్ మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాడు. టాలీవుడ్ లో అతడికి క్లోజ్ ఫ్రెండ్స్ లేనట్లే కనిపిస్తుంది. మీకు బాగా దగ్గరైన స్నేహితులు ఎవరు అంటే ముంబై లో ఉన్న వాళ్లని...చెన్నై లో ఉన్న సెలబ్రిటీల పేర్లు చెప్పాడు.జెనీలియా బెస్ట్ ఫ్రెండ్ అన్నాడు. ఇద్దరు కలిసి రెడీ సినిమా చేసిన సమయంలో బాగా క్లోజ్ అయ్యామని తెలిపాడు. అప్పటి నుంచి ఇద్దరి మధ్య మంచి స్నేహం కొనసాగుతుందన్నాడు. ప్రస్తుతం ఆమె ముంబైలో ఉన్నా? తాను హైదరాబాద్ లో ఉన్నా స్నేహం మాత్రం అలాగే కొనసాగుతుందన్నాడు. అలాగే తమిళ డైరెక్టర్ అట్లీ కూడా బెస్ట్ ఫ్రెండ్ అట. అతని భార్య కృష్ణ ప్రియ కూడా మంచి స్నేహితురాలు అని తెలిపాడు.అయితే వీళ్లిద్దరు ఎలా క్లోజ్ అయ్యారు? అన్నది మాత్రం చెప్పలేదు. అట్లీ తో రామ్ ఇంతవరకూ సినిమాలు చేసింది లేదు. కృష్ణప్రియు నటి కాబట్టి ఏదో సినిమాలో నటించి ఉండొచ్చు. అయినా కూడా ఆమె హీరోయిన్ కాదు. మరి ఈ ముగ్గురి మధ్య అంత క్లోజ్ నెస్ ఎలా బిల్డ్ అయిందో తెలియాలి.

# ముఫాసా 'మహేష్'.. ఏమన్నారంటే..



డిస్నీ రూపొందిస్తున్న "ముఫాసా: ది లయన్ కింగ్" అనే ప్రతిష్టాత్మక చిత్రానికి సూపర్‌స్టార్ మహేష్ బాబు తన వాయిస్‌ను అందించనున్న విషయం తెలిసిందే. ఈ సినిమా డిసెంబర్ 20 తెలుగులో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. డిస్నీ ఈ చిత్రాన్ని తెలుగులో మరింత బలంగా ప్రేక్షకులకు చేరవేయాలన్న ఉద్దేశంతో మహేష్ బాబును ముఫాసా పాత్రకు ఎంపిక చేసింది.మహేష్ బాబు ఈ సినిమాకు వాయిస్ ఓవర్ ఇవ్వడం తనకెంతో ప్రత్యేకమని, కుటుంబాన్ని ఎంతగానో ప్రేమించే తండ్రిగా ముఫాసా పాత్రలో మాట్లాడడం గొప్ప అనుభవంగా మారిందని పేర్కొన్నారు. "డిస్నీ చిత్రాలు నాకు ఎంతో ఇష్టం. ముఫాసా పాత్ర, తండ్రిగా తన కుమారుడిని మార్గదర్శనం చేయడమే కాకుండా, తన గుంపును సంరక్షించే రాజు అయినందున నాకు బాగా ఆకట్టుకుంది.నా కుటుంబం అంటే నాకు ఎంతో ప్రీతిగా ఉంటుంది. అందుకే ఈ డిస్నీ ప్రాజెక్ట్‌లో భాగం కావడం నాకు ఎంతో ప్రత్యేకంగా అనిపించింది. నా కుటుంబం, అభిమానులతో కలిసి తెలుగు వెర్షన్‌ను థియేటర్లో చూడటానికి ఎదురు చూస్తున్నాను" అని మహేష్ బాబు అన్నారు. ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు బారీ జెన్కిన్స్ తెరకెక్కించగా, అనేక విభిన్న పాత్రలను ప్రాణం పోసేలా డిజైన్ చేశారు.లైవ్-యాక్షన్ ఫిల్మ్ మేకింగ్ టెక్నిక్‌తో పాటు ఫోటోరియల్ కంప్యూటర్ జనరేటెడ్ ఇమేజరీ ని మిళితం చేసి రూపొందించారు. తెలుగులో మహేష్ బాబు ముఫాసాగా వినిపించనుండగా, బ్రహ్మానందం పుంబా పాత్రలో, అలీ టిమోన్ పాత్రలో తమదైన శైలిలో ప్రేక్షకులను అలరించనున్నారు. డిస్నీ స్టూడియోస్ హెడ్బ బిక్రమ్ మాట్లాడుతూ, "ప్రతీ కథను ప్రేక్షకులకు మరింత దగ్గరగా తీసుకురావడమే మా లక్ష్యం. ముఫాసా పాత్ర ప్రేక్షకులకు స్ఫూర్తిదాయకం. తెలుగులో మహేష్ బాబు వాయిస్‌లో ఈ పాత్రను ప్రాణం పోసేలా చేయడం మా ఆలోచనకు మించిన ఆనందంగా ఉంది," అని చెప్పారు.ఈ చిత్రం చిన్నతనంలో అనాథగా మారిన ముఫాసా ఎలా రాజుగా ఎదిగాడో ఆ కథను చూపించనుంది. మహేష్ బాబు అందించిన డబ్బింగ్, ఈ సినిమా తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువ అవ్వడంలో కీలక పాత్ర పోషించనుందని భావిస్తున్నారు. ఈ చిత్రానికి లిన్-మాన్యుయెల్ మిరాండా సంగీతం అందించడం విశేషం. మహేష్ బాబు వాయిస్ ఓవర్ ఈ సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అభిమానులు ఇప్పటికే భారీగా ఆసక్తితో ఎదురుచూస్తున్నారు.

# మయాంక్.. నువ్వు ఎక్కువ ఓవర్లు వేస్తూనే ఉండు: పరాస్ మాంబ్రే



ఐపీఎల్ 2024 సీజన్‌లో భారత్‌కు ఓ అద్భుతమైన పేసర్ దొరికాడు. సెన్సేషన్ బౌలింగ్‌తో దూసుకొచ్చాడు. గంటకు 156.7 కి.మీ.వేగంతో బంతిని సంధించాడు. కానీ, త్వరగానే గాయపడి జట్టు నుంచి వైదొలగాల్సిన పరిస్థితి తెచ్చుకున్నాడు. మళ్లీ జట్టులోకి రావడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాడు. ఈ క్రమంలో భారత మాజీ బౌలింగ్ కోచ్ పరాస్ మాంబ్రే కీలక వ్యాఖ్యలు చేశాడు. ట్రైనింగ్‌లో ఉన్నప్పుడైనా సరే ఎక్కువగా బంతులేయాలని సూచించాడు. దేశవాళీ క్రికెట్ ఆడటం వల్ల బౌలింగ్ నైపుణ్యం పెరుగుతుందని పేర్కొన్నాడు."మయాంక్ సిద్ధంగా లేడనే మాటను నేను అంగీకరించను. ఇప్పుడు అతడు ఆడటం లేదంతే. ఈ వయసులో ఎలా ఉన్నా సరే బౌలింగ్ చేయొచ్చు. బౌలర్ అంటేనే బౌలింగ్ చేయడమని తెలుసు కదా. కుర్రాడిగా ఉన్నప్పుడు మరికాస్త ఎక్కువగా బౌలింగ్ వేయాలి. అప్పుడే బంతిపై నియంత్రణ దొరుకుతుంది. అతడు గాయపడ్డాడు కాబట్టి అతడిని దూరంగా పెడతామంటే కుదరదు. మయాంక్‌లోని ప్రదర్శన మెరుగవ్వాలంటే మాత్రం బౌలింగ్ చేస్తూనే ఉండాలి. ఒక పేసర్‌గా.. మయాంక్‌ను ఫస్ట్‌క్లాస్ క్రికెట్ ఆడమని సూచిస్తా.ఒక సీజన్ ఆడితే.. గాయం నుంచి కోలుకున్నాక శారీరక పరిస్థితి ఎలా ఉంటుందో తెలుస్తుంది. విభిన్న పరిస్థితుల్లో బౌలింగ్ వేయడం వల్ల నైపుణ్యం పెంచుకొనేందుకు వీలు కలుగుతుంది. మైదానంలో ఆరు సెషన్లపాటు గడిపితే.. ఎక్కువ సమయం బౌలింగ్ వేస్తూనే ఉండాలి. అంతర్జాతీయ స్థాయిలో ఆడాలంటే కఠిన శ్రమ చేయాల్సిందే. దేశవాళీ సీజన్‌లో మయాంక్‌ను మరింత కష్టపడేలా చూడాలని బీసీసీఐని కోరుతున్నా" అని పరాస్ మాంబ్రే తెలిపాడు.

**సస్సెక్స్‌తో జట్టు కట్టిన జయ్‌దేవ్**

అంతర్జాతీయ క్రికెట్‌లో పెద్దగా అవకాశాలు దక్కించుకోలేని జయ్‌దేవ్ ఉనద్కత్ కౌంటీల్లోకి అడుగుపెట్టాడు. కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో ఆడనున్నాడు. ఈమేరకు సస్సెక్స్‌తో జట్టు కట్టనున్నట్లు సమాచారం. ఛాంపియన్‌షిప్‌లో చివరి ఐదు మ్యాచుల్లో జయ్‌దేవ్ ఆడతాడని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. గురువారం యార్క్‌షైర్‌తో సస్సెక్స్ తొలి మ్యాచ్ ఆడనుంది. సస్సెక్స్ తరఫున ఇప్పటికే భారత 'నయావాల్' ఛతేశ్వర్ పుజారా ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే.

# అమ్మ నన్ను ఎక్కువ బరువులు ఎత్తొద్దనేది..నీరజ్ చోప్రా




పారిస్ ఒలింపిక్స్‌లో భారతకు రజతం తెచ్చిన స్టార్ జావెలిన్ త్రో ప్లేయర్ నీరజ్ చోప్రా సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది.తాను వెయిట్ లిఫ్టింగ్ ట్రైనింగ్‌కు వెళ్లినప్పుడు తన తల్లిని ఎక్కువగా అక్కడికి తీసుకువెళ్లేవాడిని కాదని నీరజ్ పేర్కొన్నారు. ఎందుకంటే అక్కడ కఠిన శిక్షణ తీసుకోవడం చూసి తన తల్లి బాధపడేదని, తక్కువ బరువులు ఎత్తమని కోరేదని తెలిపారు."నేను ఎక్కువ బరువులు ఎత్తితే ఎక్కడ ఇబ్బందిపడతానో, గాయాలపాలవుతానో అనే భయంతో అమ్మ నన్ను తక్కువ బరువులు ఎత్తమనేది. అలా అయితే.. నేను జావెలిన్ త్రోలో ఈటెను ఎక్కువ దూరం వేయలేనని.. దానికోసం ఎక్కువ బరువులు ఎత్తాల్సిన అవసరం ఉందని ఆమెకు అర్థమయ్యేలా చెప్పేవాడిని" అని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలు తక్కువ కష్టపడి జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని కోరుకుంటారని.. ఎందుకంటే తమ పిల్లలు బాధ పడటాన్ని వారు చూడలేరని నీరజ్ అన్నారు.కాగా 2024 ఒలింపిక్స్‌లో పాకిస్థాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్ స్వర్ణపతకం సాధించగా, నీరజ్‌కు రజతం దక్కింది. దీనిపై నీరజ్ తల్లి సరోజ్ దేవి మాట్లాడుతూ.. బంగారు పతకం సాధించిన నదీమ్ కూడా తనకు కుమారుడిలాంటివాడేనని వ్యాఖ్యానించారు. దీనిపై కొందరు సానుకూలంగా స్పందించగా.. మరికొందరు మాత్రం విభిన్నమైన కామెంట్లు చేశారు. వాటిపై నీరజ్ స్పందిస్తూ.. ఆమె తల్లి హృదయంతో అలా మాట్లాడిందని స్పష్టంచేశారు.భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా (%చీవవతీుయ జష్ట్రశీజూతీు%) పారిస్ ఒలింపిక్స్‌లో రజత పతకం సాధించాడు. ఒలింపిక్స్ పోటీలు ముగిసిన అనంతరం నీరజ్ స్వదేశానికి రాకుండా జర్మనీకి బయలుదేరాడు. గాయానికి శస్త్రచికిత్సకు సంబంధించి వైద్యసలహా తీసుకోవడానికి, రాబోయే డైమండ్ లీగ్‌ల్లో పాల్గొనాలా? వద్దా అని నిర్ణయించుకోవడానికి అక్కడికి వెళ్లినట్లు తెలుస్తోంది. పారిస్‌లోని భారత ఒలింపిక్ అసోసియేషన్ వర్గాలు కూడా నీరజ్ జర్మనీకి వెళ్లినట్లు ధ్రువీకరించాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com